RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ Nizamabad | సంపుటి : 03 Vol: 03 | సంచిక : 43 Vol: 43 | మార్చి 01 ఆదివారం 2026 March 01 Sunday 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి Editor : rachamallu madhavi | పేజీలు 08 Pages 08 | వెల : రూ. 6.00 Cost: Rs 6.00 |
|---|---|---|---|---|---|---|

తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు 2

## హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

### కోఠి దవఖానాలో ప్రారంభం

**హైదరాబాద్ జన సంఘర్షణ**
తెలంగాణలో ఆడబిడ్డల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్‌లోని కింగ్ కోఠి ఆసుపత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు ఆయన స్వయంగా సర్టిఫికెట్లను అందజేశారు. మహిళల్లో వచ్చే సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్)ను నివారించడం. మన రాష్ట్రంలో ఏటా సుమారు 3,200 మంది మహిళలు ఈ వ్యాధి బారిన పడుతున్నారు. 14 ఏళ్లు నిండి, 15 ఏళ్ల లోపు ఉన్న బాలికలందరికీ ఈ టీకా వేస్తారు. ఈ డ్రైవ్ నేటి నుంచి మూడు నెలల పాటు కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4 లక్షల మంది బాలికలకు వ్యాక్సిన్ వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ. 3,000 నుండి రూ. 4,000 వరకు

➢ మిగతా 2వ పేజిలో..



## తూతూ మంత్రంగా ఎస్సీ, ఎస్టీ అవగాహన సదస్సు

- బండారుపల్లిలో ఎస్సీ ఎస్టీ అవగాహన సదస్సు.. • పౌర హక్కుల దినోత్సవం .
- నెలకు ఒకసారి నిర్వహించే ఎస్సీ ఎస్టీ అవగాహన సదస్సు
- తూతు మంత్రంగా బోధన్ అధికరణ నిర్వహిస్తున్నారు.




**బోధన్ : ఫిబ్రవరి 28 జన సంఘర్షణ**
బోధన్ మండలంలోని బండర్‌పల్లి గ్రామంలో శనివారం ఎమ్మార్వో ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. బండార్ పల్లి గ్రామంలో ఎస్సీలు అధికంగా ఉండడం 15 సం. పర్యాయాలు సర్పంచ్ పదవి ఎస్సిలే పోటీ చేసి గెలుపొందారు. అక్కడ ఎస్సీలు, బీసీలు ఉండడం ఎస్సీ లు, ఎస్టిలకు, బీసీలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు పదుల సంఖ్యలో కార్యక్రమాన్ని నిర్వహించి తూతూ మంత్రంగా వెళ్లిపోయారని బండర్ పల్లి గ్రామ ఎస్సీలు తెలిపారు. అలాగే ఎస్సీ హాస్టల్ నుండి వచ్చిన వెల్ఫేర్ అధికారి ఎవరికి అవగాహన కల్పించారు. అని వారు ఆరోపించారు. ఎస్సీ హాస్టల్ కు వెళ్ళితే సరైన వసతులు లేవని ఆ గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ గ్రామంలో అధికంగా బండర్పల్లి గ్రామంలో అధికంగా

➢ మిగతా 2వ పేజిలో..

## ఇరాన్‌పై యుద్ధం

### ఇరాన్ ప్రజలకు విముక్తి కల్పిస్తాం



**న్యూఢిల్లీ జన సంఘర్షణ**
ఇరాన్‌పై అమెరికా మరియు ఇజ్రాయెల్ దేశాలు సంయుక్తంగా యుద్ధం ప్రకటించాయి. 'ఆపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో శనివారం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ క్షిపణులు, బాంబులతో విరుచుకుపడింది. ముఖ్యంగా ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం, అధ్యక్ష భవనాలే లక్ష్యంగా ఈ మెరుపు దాడులు జరిగాయి. దాడుల ముప్పును ముందే పసిగట్టిన అధికారులు ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు సమాచారం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ సైనిక చర్యను

➢ మిగతా 2వ పేజిలో..

## మక్కా యాత్రికుల బాధితులకు అండగా

### చెక్కులు పంపిణీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ జన సంఘర్షణ**
మక్కా యాత్రలో జరిగిన ఘోర బస్సు ప్రమాద బాధితులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన 44 మంది హైదరాబాద్ వాసుల కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో పరిహారం పంపిణీ చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ. 3 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా నుంచి బయలుదేరిన యాత్రికుల బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో జరిగిన ప్రమాదంలో 44 మంది సజీవదహనమయ్యారు. విదేశాల్లో జరిగే ప్రమాదాలకు సాధారణంగా ప్రభుత్వాలు పరిహారం చెల్లించకపోయినప్పటికీ, బాధితుల దయనీయ స్థితిని చూసి మానవతా దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ప్రభుత్వం, మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని బృందాన్ని మదీనాకు పంపి సహాయక చర్యలను పర్యవేక్షించింది. మృతుల కుటుంబ సభ్యులకు తక్షణమే పాస్‌పోర్ట్‌లు, వీసాలు ఇప్పించి మదీనా

➢ మిగతా 2వ పేజిలో..

## మళ్లీ బంగారం ఆకాశం వైపు



**న్యూఢిల్లీ జన సంఘర్షణ**
దేశంలో బంగారం, వెండి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. గత రెండు రోజులుగా నిలకడగా ఉన్న ధరలు శనివారం ఒక్కసారిగా ఆకాశాన్ని తాకాయి. పెళ్లిళ్ల సీజన్ కావడంతో ఈ ధరల పెరుగుదల మధ్యతరగతి కుటుంబాలకు పెను భారంగా మారింది. హైదరాబాద్‌లో పసిడి సెగ: నగరంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 3,160 పెరిగి ఏకంగా రూ. 1,64,730కు చేరుకుంది. అలాగే 22 క్యారెట్ల (ఆభరణాల) బంగారం ధర రూ. 2,900 మేర ఎగబాకి రూ. 1,51,000 వద్ద కొనసాగుతోంది. వెండి ధరల జోరు: వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. హైదరాబాద్ మరియు చెన్నైలో కిలో వెండి ధర రూ. 5 వేలు పెరిగి రూ. 3 లక్షల మైలురాయిని తాకింది. దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో: చెన్నై: 24 క్యారెట్ల బంగారం

➢ మిగతా 2వ పేజిలో..

# హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

**మొదటిపేజీ తరువాయి..** ఉండే ఈ 'గార్డాసిల్' వ్యాక్సిన్‌ను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. మొదటి నెలలో అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో ఉంటుంది. త్వరలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (్ౖరాఎజ) కూడా అందుబాటులోకి రానుంది. క్యాన్సర్ కట్టడికి ప్రభుత్వం సమగ్ర పాలసీని రూపొందించిందని మంత్రి తెలిపారు. ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల ప్రాంతాల్లో కూడా కీమోథెరపీ సేవలు అందిస్తున్నామని, త్వరలోనే క్యాన్సర్‌ను 'నోటిఫైబుల్ డిసీజ్'గా ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారి సలహాలతో క్యాన్సర్ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

"తల్లిదండ్రులందరూ బాధ్యతగా ముందుకు వచ్చి తమ ఆడబిడ్డలకు ఈ టీకా ఇప్పించి, వారి భవిష్యత్తును కాపాడాలి" అని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా ఎస్సీ, ఎస్టీ అవగాహన సదస్సు

**మొదటిపేజీ తరువాయి..** ఎస్సీలు ఉన్నారు. పతి నెల జరపాల్సిన ఎస్సీ , ఎస్టీ అవగాహన సదస్సును అన్ని వర్గాల అధికారులను గ్రామాలకు తీసుకెళ్లి అవగాహన కల్పించాలి కానీ తూతూ మంత్రంగా 10 మందితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ప్రతి నెల ఎస్సీ ఎస్టీ అవగాహన సదస్సు ఏదో ఒక గ్రామంలో నిర్వహిస్తారు. కానీ ఎస్సీలు ఎస్టీలు అవగాహన కల్పించేందుకు ప్రతి అధికారులు గ్రామస్తులు అధికంగా పాల్గొని ఈ కార్యక్రమాలను ఎస్సీలకు అవగాహన కల్పించాలని బండర్ పల్లి ఎస్సీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ఎంఈఓ అలాగేఆర్ ఐ,ఎంపీఓ, ప్రతి నెలకొకసారి జరిగే ఎస్సి, ఎస్టి, అవగాహన సదస్సుకు అందరూ అధికారులు పాల్గొని ప్రతి ఒక్క అధికారి తన శాఖకు సంబంధించిన అంశాల్ని వ్యక్తిపరచాలని గ్రామస్తులు తెలిపారు. ఏదో తుత్తు మంత్రంగా నిర్వహించే వెళ్లిపోవడం ఫోటోలకు పోజు ఇచ్చినట్లు అవుతుందని గ్రామస్తులు ఆరోపించారు.ఇకనైనా పై అధికారులు స్పందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మార్వో విటల్, ఆర్ ఐ , ఎం ఈ ఓ. నాగయ్య, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మక్కా యాత్రికుల బాధితులకు అండగా

**మొదటిపేజీ తరువాయి..** పంపించడమే కాకుండా, అక్కడి భారత కాన్సులేట్‌తో మాట్లాడి అంత్యక్రియలు సక్రమంగా జరిగేలా చూసింది. సచివాలయంలో బాధితులతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, "ఇది ప్రజల ప్రభుత్వం, మీ కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తోడుంటాం" అని భరోసా ఇచ్చారు. తమపై నమ్మకం కలిగించేందుకే బాధితులను నేరుగా పిలిచి పరిహారం అందజేశామని వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, 2009 నుంచి తన నియోజకవర్గం నుంచి ప్రతి ఏటా ఐదుగురిని సొంత ఖర్చులతో హజ్ యాత్రకు పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజహరుద్దీన్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పవిత్రమైన ఈ నెలలో అందరూ కలిసిమెలిసి అభివృద్ధి పథంలో సాగాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

# ఇరాన్‌పై యుద్ధం

**మొదటిపేజీ తరువాయి..** ధ్రువీకరిస్తూ 8 నిమిషాల నిడివి గల వీడియోను విడుదల చేశారు. ఇరాన్ పాలకుల వల్ల అమెరికాకు, ప్రపంచ దేశాలకు ఉన్న ముప్పును తొలగించేందుకే ఈ చర్యకు దిగామని ఆయన స్పష్టం చేశారు. అణుకేంద్రాల పునర్నిర్మాణం, క్షిపణి అభివృద్ధిపై ఎన్ని హెచ్చరికలు చేసినా ఇరాన్ వినకపోవడంతోనే ఈ భారీ దాడికి పాల్పడాల్సి వచ్చిందని ట్రంప్ వివరించారు. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న ఇరాన్ ప్రజలకు ఇది విముక్తి కలిగించే గొప్ప అవకాశమని ట్రంప్ పేర్కొన్నారు. "మీ ప్రభుత్వంపై తిరగబడండి, మా సైనిక శక్తి మీకు అండగా ఉంటుంది. మేము ఆపరేషన్ పూర్తి చేసేలోపు మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఇరాన్ భద్రతా దళాలు ఆయుధాలు వీడితే రక్షణ కల్పిస్తామని, లేదంటే మరణం తప్పదని హెచ్చరించారు. మరోవైపు, ఇరాన్ కూడా ప్రతీకార దాడులు ప్రారంభించింది. పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని క్షిపణులను ప్రయోగించింది. యూఏఈ, కువైట్, ఖతార్‌లలో పేలుళ్ల శబ్దాలు వినిపించగా, బహ్రెయిన్‌లోని అమెరికా నేవీ 5వ ఫ్లీట్‌పై కూడా దాడి జరిగినట్లు సమాచారం. ముందస్తు జాగ్రత్తగా ఇరు దేశాలు తమ గగనతలాన్ని మూసివేశాయి.

ఇరాన్‌లోని ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడి భారత రాయబార కార్యాలయం భారతీయ పౌరులకు కీలక సూచనలు చేసింది. భారతీయులందరూ అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు మానుకుని ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని కోరింది.

## బాణాసంచా ప్రమాద ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

**అమరావతి, ఫిబ్రవరి28 :** కాకినాడ జిల్లా వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో చోటు చేసుకున్న ఘోర అగ్ని ప్రమాదంపై వైసిపి అధ్యక్షుడు వైఎస్.జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన అత్యంత విషాదకరమన్న వైఎస్ జగన్.. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు మృతి చెందడంపై వైఎస్.జగన్ ఆవేదన వ్య క్తం చేశారు. వేట్లపాలెం బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన భారీ పేలుడు ఘటనలో పలువురు కార్మికులు మృతి చెందడం తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా. ప్రభుత్వం వెంటనే స్పందించి క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్యం అందించాలని వైఎస్ జగన్ సూచించారు.

# మళ్లీ బంగారం ఆకాశం వైపు

**మొదటిపేజీ తరువాయి..** ధర అత్యధికంగా రూ. 1,65,820 వద్ద ఉంది. ఢిల్లీ: మేలిమి బంగారం ధర రూ. 1,64,880గా నమోదైంది.ముంబై, బెంగళూరు: ఈ నగరాల్లో 10 గ్రాముల బంగారం ధర రూ. 1,64,730 వద్ద కొనసాగుతోంది.ఇతర నగరాల్లో వెండి: ముంబై, ఢిల్లీ మరియు కోల్‌కతా నగరాల్లో కిలో వెండి ధర రూ. 2.95 లక్షల వద్ద స్థిరపడింది. అంతర్జాతీయ పరిణామాలు మరియు దేశీయంగా పెరిగిన డిమాండ్ కారణంగానే ధరలు ఈ స్థాయిలో పెరుగుతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ధరల పెరుగుదల సామాన్యులను ఆందోళనకు గురిచేస్తోంది.

# తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు

**ఖమ్మం :** ఖమ్మం జిల్లాలోని భూదాన్ భూముల వ్యవహారంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారానికి కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేశపడకుండా సంయమనంతో వ్యవహరించాలని ఆయన కోరారు. రాజకీయ ప్రేరేపిత వ్యక్తులు లేదా యూట్యూబ్ జర్నలిస్టులపై కేసులు పెట్టాల్సిన అవసరం లేదని, రేపటినాడు ప్రభుత్వం తీసుకునే మానవీయ చర్యలు చూసి వారే పశ్చాత్తాపపడతారని పేర్కొన్నారు. పేదల సంఘం ముసుగులో కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తూ, అమాయక పేదల వద్ద లక్షలాది రూపాయలు వసూలు చేసి నకిలీ పట్టాలు ఇచ్చారని మంత్రి మండిపడ్డారు. ఇటువంటి భూదందాలను బాధ్యతగల ప్రభుత్వంగా చూస్తూ ఊరుకోమని, అక్రమార్కులపై కఠినంగా ఉంటూనే పేదల పట్ల మానవీయంగా ఉంటామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏ పేదవాడికి అన్యాయం జరగనివ్వబోమని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించి గృహప్రవేశం చేయించే బాధ్యత తనదని తుమ్మల భరోసా ఇచ్చారు. గత ఆరేడేళ్లుగా కనీస సౌకర్యాలైన కరెంటు, డ్రైనేజీ, తాగునీరు లేని దుర్భర పరిస్థితుల్లో పేదలు బతుకుతున్నారని, ఇకపై ఆ అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు అర్హులైన పేదలను గుర్తించాలని ఆదేశాలు జారీ చేశానని, వారి కోసం 10 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని సిద్ధం చేయాలని సూచించానని తెలిపారు. పేదల పేరుతో సాగుతున్న ఈ అరాచకాలను కమ్యూనిస్ట్ పార్టీలు కూడా ఖండించాయని, కానీ ప్రతిపక్ష బీఆర్ఎస్ మాత్రం అక్రమార్కులను కాపాడేలా హంగామా చేయడం వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మంత్రి విమర్శించారు. తన నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి, పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశానని, దోపిడీదారుల మాటలు నమ్మి పేదలు ఆందోళన చెందవద్దని ఆయన పిలుపునిచ్చారు.

## పేలుడు ఘటన తరవాత యజమాని పరార్

### పొలాల మధ్య షెడ్డులో తయారీ కేంద్రం

### బురదమయంగా ఉండడంతో ఫైరింజన్ల రాక కష్టం

**కాకినాడ, ఫిబ్రవరి28 :** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణసంచా పేలుడు ఘటనపై ఆర్‌డీవో మల్లిబాబు స్పందించారు. పేలుడు ఘటన తర్వాత యజమాని పరారీలో ఉన్నాడని మీడియాకు వివరించారు. ఈ ఘటనలో 15 మందికి గాయాలయ్యాయని అందులో 9 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. ఈ పరిశ్రమకు ఈ ఏడాది మార్చి 31 వరకు లైసెన్స్ ఉందని, మరోవైపు కాకినాడ జీజీహెచ్‌లో ఆరుగురు బాధితులు చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో వేట్లపాలెం వాసి కప్పా వెంకట లక్ష్మి, పెద్దాపురం వాసి మోర్తా శ్రీను, సామర్లకోటకు చెందిన కె. శ్రీను, చిటికెల లక్ష్మి ఉన్నారు. పొలాల్లో 6 షెడ్లు వేసి బాణసంచా తయారుచేస్తున్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. పేలుడుకు ముందు కొందరు కార్మికులు భోజనం కోసం బయటకు వెళ్లారు. దీంతో వారు ప్రాణాలు దక్కించుకున్నారు. పేలుడు శబ్దానికి వేట్లపాలెం గ్రామంలో ఇళ్ల అద్దాలు పగిలిపోయాయి. వేట్లపాలెం బాణసంచా కేంద్రంలో పేలుడు ఘటన ప్రతి ఒక్కరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రమాద తీవ్రత పెరగడానికి అక్కడి పరిస్థితులే కారణమని స్థానికులు చెబుతున్నారు. అతి తీవ్రస్థాయిలో విస్ఫోటనం జరగడం, రెండు గంటలపాటు పేలుళ్లు కొనసాగడంతో స్థానికులు కూడా అక్కడికి చేరుకోలేని పరిస్థితి ఏర్పడింది. చివరికి ధైర్యం చేసి కొందరు స్థానికులు పేలుడు సంభవించే ప్రాంతానికి చేరుకునే సరికే చాలా మంది అగ్నికి ఆహుతయ్యారు. శరీర భాగాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. బాణసంచా తయారీ కేంద్రం పొలాల మధ్య ఉండటంతో అక్కడికి ఫైరిరజన్, అంబులెన్స్ వెళ్లే మార్గం కూడా లేదు. వరిపొలాలు బురద మయంగా ఉండటం వల్ల వాహనాలు వెళ్లలేని పరిస్థితి తలెత్తింది. ఫలితంగా చాలా సేపటి వరకు పేలుళ్లు కొనసాగాయి. ఘటనాస్థలి వద్ద పరిస్థితి భీతావహంగా మారింది. మంటల్లో కాలిపోయి, తీవ్రంగా గాయపడిన బాధితులను అతికష్టం మీద ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కాకినాడ జీజీహెచ్‌లో ఆరుగురు చికిత్స పొందుతున్నారు.

## ఘటన తీవ్రంగా కలచివేసింది

### భద్రతా ప్రమాణాలు పాటించనివారిపై చర్యలు

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్

**అమరావతి, ఫిబ్రవరి28 :** కాకినాడ పేలుడు ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో స్పందిస్తూ.. 'కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలోని బాణసంచా కేంద్రంలో జరిగిన భారీ పేలుడు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ దుర్ఘటనలో 18 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. 5 కిలోమీటర్ల మేర పేలుడు ధాటికి పక్కనే ఉన్న బడులు, ఇళ్లు దెబ్బతినడం ప్రమాద తీవ్రతకు అద్దం పడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన ఉచిత వైద్యం అందించాలి. మృతుల కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలి. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భద్రతా ప్రమాణాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి' అంటూ పీవీఎన్ మాధవ్ కోరారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసు

### నాంపల్లి కోర్టుకు హాజరైన సిఎం రేవంత్

**హైదరాబాద్, ఫిబ్రవరి28 :** హైదరాబాద్‌లోని నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం హాజరయ్యారు. గతంలో నమోదైన ఎన్నికల కోడ్ ఉల్లంఘన, కోవిడ్ నిబంధనల ఉల్లంఘన కేసుల విచారణ నేపథ్యంలో న్యాయమూర్తి ఎదుట ఆయన కోర్టులో హాజరై విచారణను ఎదుర్కొన్నారు. 2019లో జరిగిన హుజూర్‌నగర్ ఉప ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా, అప్పటి ఎంపీలైన రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి తరఫున భారీ ర్యాలీ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ర్యాలీలో సుమారు 40 కార్లు, డీజే సౌండ్ సిస్టమ్‌లతో ప్రచారం నిర్వహించారని ఎన్నికల అధికారులు పేర్కొన్నారు. వారు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక 2021లో కరోనా మహమ్మారి సమయంలో తెలంగాణ ప్రభుత్వం విధించిన కోవిడ్ నిబంధనలను పాటించకుండా ఓ పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొన్నారని కూడా రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనకు సంబంధించి కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. కోవిడ్ సమయంలో ప్రజా సమావేశాలపై పరిమితులు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి ఎన్నికల సంఘం అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన, కోవిడ్ మార్గదర్శకాలు పాటించకపోవడం వంటి అంశాలపై కేసులు నమోదు చేశారు. ఈ కేసుల విచారణలో భాగంగా నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టు న్యాయమూర్తి ఎదుట సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. కోర్టు విచారణలో తదుపరి విచారణ తేదీని నిర్ణయించే అవకాశం ఉంది. కేసుల విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో రాజకీయంగా కూడా ఈ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి కోర్టుకు హాజరుకావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సమయంలో జరిగిన ప్రచారం, కోవిడ్ సమయంలో జరిగిన సమావేశాలకు సంబంధించి చట్టపరమైన పక్రియ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

### టీచర్ జీతలు తగ్గించాలని సూచిస్తారా

### విద్యారంగ అభ్యున్నతికి ఒక్క సిఫార్స్ ఏదీ

### సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్

**హైదరాబాద్, ఫిబ్రవరి28 :** ఇటీవల సిఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముందని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు. ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

### వివిధ స్కూళ్లలో విద్యార్థుల ప్రదర్శనలు

**కోనసీమ, ఫిబ్రవరి28 :** ఆలమూరు మండల కేంద్రంలోని శ్రీ సిద్దార్థ పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 28న ఈ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ ఏడాది స్కిన్నోవా .26 పేరుతో ఈ సైన్స్ దినోత్సవం లో దయినందిన జీవితంలో విజ్ఞాన శాస్త్ర ప్రాధాన్యతను వివరించే విధంగా విద్యార్థులు వివిధ ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ఆనందించదగ్గ విషయం అన్నారు. విద్యార్థిని విద్యార్థుల్లో సృజనాత్మక, తార్కిక మేధస్సును పెంపొందించే ఈ ప్రదర్శనలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు. ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ , రామన్ ఎఫెక్ట్ను కనుగొని భారతదేశానికి నోబెల్ బహుమతిని తీసుకువచ్చిన సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ ఈ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ నమూనాలు, ప్రదర్శనలను ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా రాకెట్ నమూనా, ఎలక్ట్రిక్ బెల్, వాల్కనో, విండ్ మిల్, సబ్మెరైన్స్ మొదలైన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిఫాల్స్ గుణశేఖర్, జెస్సి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సైన్స్ ఎగ్జిబిషన్ కరస్పాండెంట్ తుమ్మ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టు వర్కులను తయారుచేసి ప్రదర్శించారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక


# అన్యమత ప్రచారంపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం

రాజంపేట: ఫిబ్రవరి 28 (జనసంఘర్షణ)

రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్య మత ప్రచారం జరుగుతుందన్న విషయంపై పూర్తి విచారణ నివేదిక అనంతరం హోమియోపతి వైద్యురాలు పద్మశ్రీ పై చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి రవీందర్ గౌడ్ తెలిపారు. శనివారం వివిధ పత్రికలలో వచ్చిన వార్త కథనాలపై ఆయన స్పందించి విచారణ చేపట్టారు. మండల వైద్యాధికారి విజయ మహాలక్ష్మితో పాటు వైద్య సిబ్బంది తో మాట్లాడారు. పూర్తి విచారణ జరిపిన అనంతరం రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆయుష్ (వరంగల్ ) ప్రాంతీయ కార్యాలయంలో నివేదిక అందజేస్తామని అనంతరం వారి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఆస్పత్రిలో మత ప్రచారం నిర్వహించడం చట్టరిత్యా నేరమని ఏవైనా ఇస్తా ఇష్టాలు అనేవి వ్యక్తిగత విషయాలని ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని అన్నారు. ఇలాంటి ఘటనలు జిల్లాలో ఎక్కడ కూడా జరగకుండా ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు.



**అన్ని వైద్య సేవలు రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేటి నుండి రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మండలంలోని అన్ని గ్రామాలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి రవీందర్ గౌడ్ తెలిపారు. రాజంపేటకు విచారణ నిమిత్తం వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజంపేట మండలంలో ఎర్రపహాడ్, రాజంపేట ఆరోగ్య కేంద్రాలలో ఉన్నటువంటి సమస్యలపై ఇరు వైద్యాధికారులతో చర్చించామని రెండు సెంటర్లలో అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని రాజంపేట మండల ప్రజలు రాజంపేట లోనే వైద్య సేవలు వినియోగించుకోవాలన్నారు. ఏ.ఎన్.సి, వ్యాక్సిన్ అందుబాటులో ఉంచామని తెలిపారు. అన్ని రకాల మందులు ఆస్పత్రిలో ఉన్నాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం మార్చి 4 నుండి వందరోజుల హెల్త్ మిషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏ ఏ అవసరాలు ఉంటాయో వాటన్నిటిని దృష్టిలో ఉంచుకొని 80 శాతం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.

**హోమియోపతి వైద్యురాలు పద్మశ్రీ పై ఫిర్యాదు**

రాజంపేట మండల హోమియోపతి వైద్యురాలు పద్మశ్రీ అన్యమత ప్రచారం చేస్తూ రోగులకు పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని బిజెపి, హిందు వాహిని ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి రవీందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. వైద్యం కోసం వచ్చే రోగుల పట్ల మతాన్ని అంటగడుతూ బైబుల్, ప్రార్థనలు, చేస్తూ మత ప్రచారం చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఇలాంటి ఘటనలు మరోసారి పునరువృతం అయితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి విజయ మహాలక్ష్మి, జిల్లా అధికారి చలపతిరావు, బిజెపి నాయకులు పిట్ల శ్రీను, గుర్రాల రాము, హిందూ వాహిని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెరిసిన చపాట మిర్చి

- నాలుగు సంవత్సరాల తరువాత దేశీ మిర్చి ధరలు పుంజుకుంటున్నాయి
- వరంగల్ మార్కెట్‌లో క్వింటాకు రూ.50 వేలు
- కేసముద్రంలో రూ.18,789 పలికిన తేజ రకం
- నాలుగేళ్ల తర్వాత పుంజుకుంటున్న ధరలు

వరంగల్: ఫిబ్రవరి 28 జన సంఘర్షణ




వరంగల్ (ఏనుమాముల) వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం చపాట(దేశీ) మిర్చి ధరలు మెరిశాయి. నాలుగు సంవత్సరాల తరువాత దేశీ మిర్చి ధరలు పుంజుకుంటున్నాయి. మెరిసిన చపాట మిర్చి. కేసముద్రంలో రూ.18,789 పలికిన తేజ రకం. నాలుగేళ్ల తర్వాత పుంజుకుంటున్న ధరలు. వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం చపాట(దేశీ) మిర్చి ధరలు మెరిశాయి. 2021-22లో మిర్చి ధరలు, ముఖ్యంగా దేశీ మిర్చి ధర క్వింటాకు లక్ష రూపాయల వరకు పలికింది. ఆ తరువాత గడిచిన నాలుగేళ్లుగా రూ.30వేల నుంచి రూ.40వేలు.. తేజ, వండర్‌హాట్, యూఎస్ 341 లాంటి రకాలకు రూ.12వేల నుంచి రూ.16వేలు పలికాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అనేక మంది రైతులు మిర్చి బస్తాలను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు.ప్రస్తుత సీజన్‌లో కొంత కాలంగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. శుక్రవారం వరంగల్ వ్యవసాయ మార్కెట్లో దేశీ మిర్చి క్వింటాకు రూ.50 వేలు పలికింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పుల్లూరుపల్లి గ్రామానికి చెందిన ఎ.రవీందర్‌రావు అనే రైతు 9 బస్తాల దేశీమిర్చిని అంబికా అండ్ కంపెనీ అడ్తికి తీసుకురాగా శాంతి ఇండస్ట్రీస్ నిర్వాహకులు క్వింటాకు రూ.50 వేల చొప్పున కొనుగోలు చేశారు. జియోట్యాగింగ్ కలిగిన దేశీ మిర్చికి విదేశాలలో మంచి డిమాండ్ ఉండడంతో ఎగుమతులు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. కాగా, వరంగల్ వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం మిర్చి ధరలు గరిష్టంగా క్వింటాకు ఈ విధంగా ఉన్నాయి. తేజ - రూ.18,700, వండర్‌హాట్ - రూ.36వేలు, దీపిక రూ.30 వేలు, యూఎస్ 341 - రూ.22.100, ఎల్లో మిర్చి (తేజ) రూ.23 వేలు, తాలు మిర్చి రూ.12వేలు ధర పలికాయి.

**కేసముద్రంలో గరిష్ఠంగా రూ.18,789**

కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం 45 మంది రైతులు 495 బస్తాల్లో తేజరకం మిర్చి విక్రయానికి తీసుకువచ్చారు. ఎలక్ష?ట్రనిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్(ఈ-నామ్) విధానంలోని ఈ-వేలంలో వ్యాపారులు క్వింటాకు గరిష్టంగా రూ.18,789, కనిష్టంగా రూ.17,521, సగటున రూ.18,489 ధరల చొప్పున ఖరీదులు చేశారు. మార్కెట్‌లో ఈ నెల మొదటివారంలో మిర్చి సీజన్ ప్రారంభం కాగా, తొలుత క్వింటాకు రూ.16,300 నుంచి రూ.16,800 వరకే సగటు ధరలు ఉన్నాయి. మార్కెట్‌కు వరుస సెలవుల అనంతరం ఈనెల 18న సగటు ధర రూ.17,011ఉండగా క్రమంగా పెరుగుతూ తాజాగా రూ.18,489కి చేరింది. ఖమ్మం, వరంగల్ మార్కెట్ల రాబడులు, కోల్డ్ స్టోరేజీల్లో ఉన్న నిల్వలు, ఇతర దేశాల ఎగుమతుల అంశాలన్నీ ఇక్కడి మిర్చి ధరలను ప్రభావితం చేస్తున్నట్లు వ్యాపారులు విశ్లేషిస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 1 నుండి గ్రామాల్లో ప్రచారం, రాష్ట్ర పతికి వినతి పత్రాలు

- మార్చి 9న ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కిసాన్, మజ్దూర్ పార్లమెంట్
- సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో యస్ కె యం రాష్ట్ర కన్వీనర్ల పిలుపు....

హైదరాబాద్ సిటిబ్యూరో /ఫిబ్రవరి 28 ( జనసంఘర్షణ )



కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 1 నుండి గ్రామాల్లో ప్రచారం, రాష్ట్రపతికి వినతి పత్రాలు పంపడం మార్చి 9న ఢిల్లీలో కిసాన్ మజ్దూర్ పార్లమెంటు నిర్వహిస్తామని ఈరోజు ఫిబ్రవరి 28న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) రాష్ట్ర కన్వీనర్లు టీ సాగర్, బి రాము, డి జి ప్రసాద్,మండల వెంకన్న, బుర్రి ప్రసాద్, జక్కుల వెంకటయ్య,మామిడాల బిక్షపతి , విజయ్ లు పిలుపునిచ్చారు. కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ...భారతదేశం అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని,4 లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ బిల్లు 2025, విత్తన బిల్లు 2025 ఉపసంహరించాలని, వీబీజీరాంజీ చట్టం 2025 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు, గ్రామసభలు నిర్ణయించిన విధంగా గ్రామీణ ప్రజలకు పని హామీ ఇచ్చే ఎంఎన్ఆర్ఈజీఏ ను రద్దు చేస్తూ వీబీజీరాంజీ చట్టాన్ని విధించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. బహుళ జాతి కంపెనీల విత్తనాలను దిగుమతి చేసుకోవడం, ఇష్టానుసారంగా వసూలు చేసే స్వేచ్ఛ , విత్తనాల బ్లాక్ మార్కెటింగ్ చేయడానికి అనుమతించే కొత్త విత్తన బిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం భారతదేశం యొక్క సార్వభౌమత్వాన్ని , స్వావలంబనను అమెరికాకు అప్పగించిందని. చారిత్రాత్మక రైతుల పోరాటం నేపథ్యంలో డిసెంబర్ 9, 2021 నాటి లేఖలో కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసిన అన్ని అంశాలపై పోరాటాన్ని కొనసాగిస్తామని, పూర్తి రుణ మాఫీ , అన్ని పంటలకు జ2౦50% మీద్రా కోసం చట్టాన్ని అమలు చేయడంపై మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఒప్పందాన్ని అమలు చేయలేదు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తున్నదని జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రాలకు 60 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల నిర్వహిస్తున్న పోరాటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదే రకంగా ప్రధాన ప్రతిపక్షం అండగా నిలబడాలని కోరారు.

# రోడ్డు భద్రత, మత్తు పదార్థాల దుష్ప్రభావం పై విద్యార్థులకు అవగాహన..

భిక్కనూర్. ఫిబ్రవరి 28 (జనసంఘర్షణ)



బిక్కనూరు: విద్యార్థులు, రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాల పై జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ఇర్షాద్ అలీ, కృష్ణ తేజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ ఇర్షాద్ అలీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..“ప్రతి ఒక్కవిద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి” అని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నసురుల్లాబాద్ కాలేజీ భవనం పైనుంచి దూకి ఉద్యోగి ఆత్మహత్య..

నసురుల్లాబాద్. ఫిబ్రవరి 28 (జనసంఘర్షణ)




నసుల్లాబాద్ మండలం దుర్కి శివారులోని ఎస్ఆర్ఎన్‌కె డిగ్రీకళాశాలలో శనివారం విషాదం చోటు చేసుకుంది. కళాశాలలో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న షేక్ అహ్మద్ భవనం పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతుడు కొంతకాలంగా కుటుంబ సమస్యలతో సతమతమవుతున్నట్లు సమాచారం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.

# నిర్వహణ లోపంతో అధ్వానంగా జవహర్ నగర్ కమిటీ హాల్

హైదరాబాద్ సిటీ బ్యూరో /ఫిబ్రవరి 28( జనసంఘర్షణ )



గాంధీనగర్ డివిజన్లోని జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ నిర్వహణను జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోక పోవడంతో ఆన అధ్వానంగా మారుతుంది. కమ్యూనిటీ హాల్లో వివాహలు, జన్మదిన వేడుకులు తదితర శుభకార్యాలు తరుచు కొనసాగుతుంటాయి. కా ఆయా వేడుకలు ముగిస తర్వాత హాల్ ను శుభ్ర పర్చక పోవడతో ఎక్కడి చెత్తా అక్కడే దర్శనం ఇస్తుంది. దీంతో తర్వాతో శుభకార్యాలు చేసుకునే వారు ఇబ్బందులు పడుతున్నారు. కమ్యూనిటీ హాల్ కార్యక్రమాలు చేసుకోవడానికి రూ11,800 జీహెచ్ఎంసీ చెల్లించాలి. కానీ అధికారులు మాత్రం నిర్వహణ చేయడం లేదని స్థానిక ప్రజలు చెబుతున్నారు. శనివారంఎస్ఆర్టీ జవహర్ నగర్ వ్యాయమశాల, ఆట స్థలము, కల్యాణ మండపం పరిరక్షణ కమిటికి అధ్యక్షుడు నర్మెట్ట మల్లేష్ లేకరుల సమావేశంలో మాట్లాడారు. జవహర్నగర్ కమ్యూనిటీ హాల్ నిర్వాహణ బాధ్యతలను ఎస్ఆర్టీ జవహర్నగర్ వ్యాయమశాల, ఆట స్థలము, కల్యాణ మండపం పరిరక్షణ కమిటీకి అప్పగించాలని కోరారు. కమ్యూనిటీ హాల్ నిర్మించి 30 సంవత్సరాలు అవుతున్నా పర్యవేక్షణ ఏమాత్రం లేక పోవడంతో గతంలో అద్వానంగా మరడంతో .పరిరక్షణ కమిటీ కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి కృషి చేసిందన్నారు. 26 లక్షల రూపాయిలతో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. జీహెచ్ఎంసీ పర్యవేక్షణలో కొనసాగితే కమ్యూనిటీ పాత పరిస్థితి చేరకుంటుందన్నారు. నిర్వహణ బాధ్యత కమిటికి అప్పగించాలని కోరారు. కమిటీ ప్రధాన కార్యదర్శి గుండు నాగేశ్వరరావు, దినేశ్కుమార్, గుండు మహేందర్, నాగెల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధే నా లక్ష్యం

**❑ సొంత ఖర్చులతో సోలార్ వెలుగులు నింపిన కౌన్సిలర్**

భద్రాద్రి కొత్తగూడెం : ఫిబ్రవరి 28జన సంఘర్షణ జిల్లా బ్యూరో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట లో ప్రజల కష్టాలకు స్పందించి అభినందనలు అందుకుంటున్న డా. ఉదయ జ్యోతి. మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు సమగ్ర అభివృద్ధే నా ధ్యేయమని కౌన్సిలర్ డాక్టర్ భూక్యా ఉదయ జ్యోతి స్పష్టం చేశారు. వార్డులో ఎక్కడ ఏ సమస్య ఉన్నా, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిసినా “నేను ఉన్నాను” అంటూ ఆమె ముందుండి పరిష్కరిస్తున్నారు. గత కొన్నేళ్లుగా 14వ వార్డులోని పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు లేక స్థానికులు చీకట్లో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన ఉదయ జ్యోతి , ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా తమ సొంత ఖర్చులతో నూతన విద్యుత్ స్తంభాలను కొనుగోలు చేయించి, వాటికి అధునాతన సోలార్ లైట్లను ఏర్పాటు చేయించారు. ఎన్నో ఏళ్లుగా అనేకమంది ప్రజాప్రతినిధులకు విన్నవించినా తీరని ఈ సమస్యను, నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ చొరవ చూపి పరిష్కరించడంపై వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వార్డులో విద్యుత్ వెలుగులు నింపినందుకు స్థానికులు ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వార్డు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ఎల్ ఎస్ మాక్ టెస్ట్‌ను ఆన్‌లైన్ విధానంపై అవగాహన

**❑ పదవ తరగతి విద్యార్థుల రాబోయే పరీక్షలను దృష్టిని సాధించాలి**

బోధన్: ఫిబ్రవరి 28జన సంఘర్షణ



బోధన్ డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయం సమావేశపు హాలులో శనివారం రోజున బోధన్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, మైనార్టీ గురుకులం బాయ్స్, గర్ల్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పాఠశాలలో మూడవ తరగతి విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎస్ మాక్ టెస్ట్‌ను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించవలెనని సూచించబడింది. అలాగే ప్రభుత్వ పాఠశాలలలో రెండవ తరగతి విద్యార్థులకు ఎఫ్.ఎల్.ఎం సామర్థ్యాలపై శిక్షణ ఉపాధ్యాయు విద్యార్థులచే ముగింపు పరీక్షలు నిర్వహించబడుతున్నట్లు తెలియజేయబడింది. ఈ పరీక్షలను అన్ని పాఠశాలలు సమగ్రంగా పూర్తి చేయాలని ఆదేశించబడింది. అదేవిధంగా, ప్రతి పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులతో ఎఫ్.ఎల్.ఎం సామర్థ్యాల పురోగతిపై మండల విద్యాధికారి నాగయ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తగిన సూచనలు, సలహాలు అందజేసి, వాటిని సమర్థవంతంగా అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. పదవ తరగతి విద్యార్థుల రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని, విద్యార్థులను శాస్త్రీయంగా మరియు మానసికంగా సిద్ధం చేయాలని మండల విద్యాధికారి నాగయ్య సూచించారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని మాధ్యమాల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు విజయ్, యూసుఫ్, దేవానంద్, విజయ, రేఖ, ఎం.ఐ.ఎస్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలో ఐ మ్యాక్స్ లైట్స్ ఏర్పాటు


బోధన్: ఫిబ్రవరి 28 జన సంఘర్షణ



బోధన్ పట్టణంలోని రకాస్ పేట్,పాత బోధన్ పట్టణంలోని రకాస్ పేట్, పాత బోధన్ హెడ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర ఐ మ్యాక్స్ లైట్స్ ఏర్పాటు చేయించిన మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ,ఏ ఈ శ్రీనివాస్, మున్సిపల్ ఎలక్ట్రిషన్స్ , తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్: అర్ధరాత్రి తల్లిని కాల్చేసి చంపాడు!

కోటగిరి: ఫిబ్రవరి 28 (జనసంఘర్షణ)



కోటగిరి లో అత్యంత కిరాతక ఘటన జరిగింది. మద్యం మత్తులో ఓ కొడుకు కన్నతల్లిని ప్రాణాలతో ఉండగానే తగలబెట్టి హత్య చేశాడు. స్థానికుల వివరాలు.. బ్రాహ్మణ గల్లికి చెందిన మానాజీ మద్యానికి బానిస అయ్యాడు. శుక్రవారం రాత్రి తల్లి భూమవ్వై దాడి చేసి ప్రాణాలతో ఉండగానే ఇంట్లోని పాత బట్టలు వేసి నిప్పు పెట్టి కాల్చి చంపాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## శివయ్య ఊరేగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకుడు శ్రీ చరణ్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం. ఇల్లెందు ప్రతినిధి.( జన సంఘర్షణ )



ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో నిర్వహించిన శివుడి ఊరేగింపు కార్యక్రమం భక్తి, ఉత్సాహ వాతావరణంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు రామ్ రెడ్డి, శ్రీ చరణ్ రెడ్డి లు పాల్గొన్నారు. అలాగే కామేపల్లి మండల గ్రామ కమిటీ సభ్యులు , సర్పంచ్ అనురాధ గారు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. శివుడి విగ్రహాన్ని గ్రామ వీధులలో ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లి, భక్తులు హరహర మహాదేవ్ నినాదాలతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. నాయకులు శివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో ఐక్యత, ఆధ్యాత్మికత మరింత బలపడాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమం ప్రశాంతంగా, భక్తి భావంతో ముగిసింది.

## విద్యుత్ లైన్మెన్ దుర్మరణం

వీకోట, ఫిబ్రవరి 28 జన సంఘర్షణ :



విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ నందు ఫీజు వేస్తూ జారి కింద పడటంతో విద్యుత్ లైన్ మాన్ మృతి చెందిన సంఘటన వికోట లో జరిగింది. రాళ్ళబుదుగురుకు చెందిన రామకృష్ణప్ప కుమారుడు గణేష్( 27) గత ఏడు సంవత్సరాలుగా ట్రాన్స్కో కార్యాలయం నందు జేఎల్ఎం గా విధులు నిర్వహిస్తున్నాడు. వి కోట పట్టణంలోని సాయి గార్డెన్ వద్ద గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజు వైర్లు వేస్తూ జారిపడ్డాడు. అపస్మార క స్థితికి చేరుకున్న అతన్ని వికోట ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## బాన్సువాడ టీకాల ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి..

బాన్సువాడ. ఫిబ్రవరి 28 (జనసంఘర్షణ)



బాన్సువాడ మండలం హనుమాజీపేట పీహెచ్‌సీ పరిధిలోని తిరుమలపూర్ డీఎం తండాలో శనివారం వ్యాక్సినేషన్ ప్రక్రియను జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రోహిత్ పరిశీలించారు. టీకాల అమలు విధానం సేవల నాణ్యత. పనితీరును సమీక్షించారు. ఐస్ ఫ్యాక్స్ సంసిద్ధత. వినియోగం.కోల్డ్ చైన్ నిర్వహణపై ఆరా తీశారు. లబ్ధిదారుల డ్యూ లిస్టు పరిశీలించారు. తప్పనిసరిగా టీకాలు వేసేందుకు ఆయా కుటుంబాల్లో అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

## కిడ్నీ బాధితులకు అండగా ఎమ్మెల్యే జారే

**❑ అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో పలు కార్యక్రమలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే**

భద్రాది కొత్తగూడెం జిల్లాఅశ్వారావుపేట, జన సంఘర్షణ ఫిబ్రవరి 28:





అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్ర పర్యటనలో భాగంగా స్థానికంగా కిడ్నీ సమస్యలతో బాధప డుతున్న మినుగుల నిర్మల కన్నయ్య పరిస్థితినీ స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ దేరంగుల ప్రసాద్ సమస్యను ఎమ్మెల్యే జారే దృష్టికి తీసుకు వెళ్లగా ఎమ్మెల్యే జారే వారిని స్వయంగా కలి సి పరామ ర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వైద్యానికి పూర్తి స్థాయిలో తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా మెరుగైన చికిత్స కోసం నిమ్స్ హాస్పిటల్ హైదరాబాదులో చేరాలని సూచించారు.అవసరమైన ఏర్పాట్లకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, అశ్వారావుపేట మండల యువజన నాయకులు జూపల్లి ప్రమోద్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్ మిండా హరిబాబు, మున్సిపల్ కౌన్సిలర్ దేరంగుల ప్రసాదు, దగ్గుమిల్లి నరేంద్ర, పసుపులేటి రామస్వామి,తదితర ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. కిడ్నీ బాధితులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే జారేనీ ప్రజలు ప్రశంసించారు.

## నిర్మల హైస్కూల్లో నిర్వహించిన మెగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి టోనీ

ఖమ్మం.సింగరేణి ప్రతినిధి.(జన సంఘర్షణ )




ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ ఇక్కడ ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను చూడటం నాకు చాలా సంతోషాన్ని కలిగిస్తోంది. పాఠ్యపుస్తకాలకు మించి, సొంతంగా పరిశోధన చేసి, నమూనాలను తయారు చేసిన విద్యార్థులందరినీ అభినందిస్తున్నానని తెలిపారు. అలాగే సైన్స్ అంటే కేవలం ప్రయోగశాల మాత్రమే కాదు, అదొక ఆలోచనా విధానం అని మనం నిత్యం చూసే ప్రతి వస్తువు వెనుక సైన్స్ ఉంటుంది అని నేటి చిన్న ఆవిష్కరణలే రేపటి పెద్ద సాంకేతికతకు నాంది అని మీరు తయారు చేసిన మోడల్స్, బయాలజీ ప్రాజెక్ట్‌లు, పర్యావరణ పరిరక్షణ నమూనాలు మీ నిబద్ధతను తెలియజేస్తున్నాయి అని తెలుపుతూ విద్యార్థులారా! మీ ప్రశ్నలే సైన్స్‌కు మూలం. ‘ఎందుకు?’, ‘ఎలా?’ అని ప్రశ్నించడం ఆపకండి. ఈ ప్రదర్శనలో గెలుపు ఓటములు ముఖ్యం కాదు, నేర్చుకున్న కొత్త విషయం ముఖ్యం. సైన్స్, టెక్నాలజీలో మీ ఆసక్తిని ఎప్పటికీ కోల్పోకండి. మీరు ఈ దేశ భవిష్యత్తు శాస్త్రవేత్తలు మరియు ఇంజనీర్లు కావాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇంత బాగా నిర్వహించిన యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు మద్దతునిచ్చిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు. మీ అందరి భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండాలని కోరుకుంటూ, ఈ సైన్స్ ఫెయిర్ విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను ధన్యవాదాలు అని తెలిపారు.

## మోతె శివారులో చిరుతపులి సంచరిస్తున్న ప్రాంతాల పరిశీలన

లింగంపేట: ఫిబ్రవరి 28 (జనసంఘర్షణ)



మండలంలోని మోతె గ్రామ శివారులో చిరుత పులి సంచరిస్తున్న అటవీ ప్రాంతాలను శుక్రవారం రాత్రి కామారెడ్డి ఎఫ్డీవో రామకృష్ణ పరిశీలించారు. మోతె, గాంధీనగర్, ఎల్లారం, ఎల్లమ్మతండా, బూరుగిద్ద గ్రామాల శివారులో గత కొన్ని రోజులుగా చిరుతపులి సంచరిస్తూ 15 రోజుల వ్యవధిలో వరుస దాడులు చేస్తూ లేగదూడలను, గేదెలను హతమార్చిన విషయం అధికారులు, గ్రామస్తులు ఆయన దృష్టికి తెచ్చారు. దాంతో అటవీ ప్రాంతాల్లో చిరుత జాడ తెలుసుకోవడానికి స్నాప్ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చిరుత సంచారాన్ని గుర్తించి బోను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎల్రాపహడ్ సెక్షన్ అధికారి వినోద్, బీట్ అధికారి లింగయ్యతో పాటు సర్పంచ్ సర్పంచ్ వజీర్ సుజాత భాయి అశోక్, ఉపసర్పంచ్ పందిరి రవి గ్రామస్తులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

బిక్కనూరు: ఫిబ్రవరి 28 (జనసంఘర్షణ)



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన, వ్యాసరచన ఉపన్యాసం, సైన్స్ రంగోలి, వివిధ సైన్స్ ప్రయోగాలు ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ప్రదర్శించారు. అనంతరం వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదరికం నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి

కుప్పం, ఫిబ్రవరి 28 జన సంఘర్షణ:



రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా పి4 పథకాన్ని అమలు చేస్తున్నారని మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు గౌని వారి శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదరిక నిర్మూలనకు చేపట్టిన పథకాల గురించి ఇంటి ఇంట వివరించారు. శాంతిపురం మండలం 5 పంచాయతీల పరిదిలోని 5 గ్రామాలు బంతిమడుగు గొల్లపల్లి, కర్లగట్ట, చిన్నారుదొడ్డి, నడింపల్లి, తుమ్మిసి గ్రామాలలో పింఛన్లు పంపిణీ చేశారు. ఆంధ్ర రాష్ట్రాన్ని దేశంలోనే అగ్ర భాగాన నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్ లో కృషి చేస్తున్నారన్నారు. కుప్పం నియోజకవర్గంలో కూడా దాదాపు 25 పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయన్నారు. విమానాశ్రయం సైతం రానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన సింగిల్ విండో అధ్యక్షులు జనార్ధన్ రాజు

కార్వేటినగరం ఫిబ్రవరి 28 జన సంఘర్షణ:



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు డాక్టర్ వి.ఎం. థామస్ సూచనలు మేరకు కొల్లగుంట పంచాయతీ పరిధిలోని కొల్లగుంట ఏఏడబ్ల్యూలో సింగల్ విండో చైర్మన్ జనార్దన్ రాజు ఐటీడీపీ మండల ప్రెసిడెంట్ టి. సుమన్ పేదలకు, గ్రామస్తులకు పింఛన్లు పంపిణీ చేశారు.

# తూతూ మంత్రంగా ఎస్సీ, ఎస్టీ అవగాహన సదస్సు..

- బండారుపల్లిలో ఎస్సీ ఎస్టీ అవగాహన సదస్సు..
- పౌర హక్కుల దినోత్సవం .
- నెలకు ఒకసారి నిర్వహించే ఎస్సీ ఎస్టీ అవగాహన సదస్సు
- తూతు మంత్రంగా బోధన్ అధికరణ నిర్వహిస్తున్నారు.

బోధన్ : ఫిబ్రవరి 28 జన సంఘర్షణ



బోధన్ మండలంలోని బండర్‌పల్లి గ్రామంలో శనివారం ఎమ్మార్వో ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. బండార్ పల్లి గ్రామంలో ఎస్సీలు అధికంగా ఉండడం 15 సం. పర్యాయాలు సర్పంచ్ పదవి ఎస్సిలే పోటీ చేసి గెలుపొందారు. అక్కడ ఎస్సీలు, బీసీలు ఉండడం ఎస్సీ లు, ఎస్టిలకు, బీసీలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు పదుల సంఖ్యలో కార్యక్రమాన్ని నిర్వహించి తూతూ మంత్రంగా వెళ్లిపోయారని బండర్ పల్లి గ్రామ ఎస్సీలు తెలిపారు. అలాగే ఎస్సీ హాస్టల్ నుండి వచ్చిన వెల్ఫేర్ అధికారి ఎవరికి అవగాహన కల్పించారు. అని వారు ఆరోపించారు, ఎస్సీ హాస్టల్‌కు వెళితే సరైన వసతులు లేవని ఆ గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ గ్రామంలో అధికంగా బండర్పల్లి గ్రామంలో అధికంగా ఎస్సీలు ఉన్నారు. ప్రతి నెల జరపాల్సిన ఎస్సీ ,ఎస్టీ అవగాహన సదస్సును అన్ని వర్గాల అధికారులను గ్రామాలకు తీసుకెళ్లి అవగాహన కల్పించాలి కానీ తూతూ మంత్రంగా 10 మందితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ప్రతి నెల ఎస్సీ ఎస్టీ అవగాహన సదస్సు ఏదో ఒక గ్రామంలో నిర్వహిస్తారు. కానీ ఎస్సీలు ఎస్టీలు అవగాహన కల్పించేందుకు ప్రతి అధికారులు గ్రామస్తులు అధికంగా పాల్గొని ఈ కార్యక్రమాలను ఎస్సీలకు అవగాహన కల్పించాలని బండర్ పల్లి ఎస్సీ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ ఎంఈఓ అలాగే ఆర్ ఐ,ఎంపీఓ, ప్రతి నెలకొకసారి జరిగే ఎస్సి, ఎస్టి, అవగాహన సదస్సుకు అందరూ అధికారులు పాల్గొని ప్రతి ఒక్క అధికారి తన శాఖకు సంబంధించిన అంశాల్ని వ్యక్తిపరచాలని గ్రామస్తులు తెలిపారు. ఏదో తుత్తు మంత్రంగా నిర్వహించే వెళ్లిపోవడం ఫోటోలకు పోజు ఇచ్చినట్లు అవుతుందని గ్రామస్తులు ఆరోపించారు. ఇకనైనా పై అధికారులు స్పందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మార్వో విటల్, ఆర్ఐ, ఎంఈఓ. నాగయ్య, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్‌కు ‘పాల్వంచ’ పేరు చేర్చాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాసిన ఎమ్మెల్యే కూనంనేని.
- పాల్వంచ పాత వైభవం, ప్రజా ఆకాంక్షల మేరకే ఈ డిమాండ్.
- ‘కొత్తగూడెం - పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్’గా నామకరణం చేయాలి.
- అసెంబ్లీలో తీర్మానం చేసి పేరు మార్చాలని సీఎంకు విన్నపం.
- కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు.

28..2.. ఫిబ్రవరి జన సంఘర్షణ ప్రతినిధి జిల్లా బ్యూరో ఎస్కే అన్వర్



కొత్తగూడెం: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పేరును ‘కొత్తగూడెం – పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్’గా మార్చాలని కోరుతూ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. ఇటీవల కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలతో పాటు సుజాతనగర్ మండలంలోని ఏడు పంచాయతీలను విలీనం చేసి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ నూతన కార్పొరేషన్‌కు కేవలం కొత్తగూడెం పేరు మాత్రమే ఉందని, పాల్వంచ పేరు చేర్చాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారని, వారి మనోభావాలను గౌరవిస్తూ పేరు మార్చాలని ఎమ్మెల్యే కోరారు. పాల్వంచకు ఘనమైన చరిత్ర ఉందని, గతంలో ఇది ఒక సంస్థానంగా, ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా విరాజిల్లిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అటువంటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన పాల్వంచ పేరును కార్పొరేషన్‌లో చేర్చడం ద్వారా ఆ ప్రాంత గౌరవాన్ని, ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడినట్లవుతుందని కూనంనేని పేర్కొన్నారు. కార్పొరేషన్ పేరు మార్పు విషయంలో పాల్వంచ ప్రజల కోరిక అత్యంత సమంజసమని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరితగతిన ‘కొత్తగూడెం–పాల్వంచ మున్సిపల్ కార్పొరేషన్’గా అధికారిక ప్రకటన వెలువడేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరుతూ పంపిన లేఖలో ఆయన వివరించారు.

# తల్లిని హతమార్చిన తనయుడు

- కోటగిరిలో దారుణ ఘటన.
- పెన్షన్ డబ్బుల కోసం

బోధన్: ఫిబ్రవరి 28 జన సంఘర్షణ

కోటగిరి మండల కేంద్రంలో అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. పెన్షన్ డబ్బుల కోసం కన్నతల్లిని క్రూరంగా హత్య చేసిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన పద్మశాలి మానాజీ (45) మద్యానికి బానిసై తరచూ తన తల్లి పద్మశాలి భూమవ్వ (70)తో డబ్బుల విషయంలో గొడవపడుతూ ఉండేవాడని సమాచారం. వృద్ధురాలికి వచ్చే ప్రభుత్వ పెన్షన్ మొత్తాన్ని ఇవ్వాలని, తరచు ఇల్లు అమ్మివేయాలని ఒత్తిడి తెచ్చినప్పటికీ ఆమె నిరాకరించడంతో వివాదం తీవ్రరూపం దాల్చింది. నిన్న రాత్రి ఆగ్రహానికి లోనైన మానాజీ ఖాళీ గాజు సీసాతో తల్లి తలపై బలంగా కొట్టి, అనంతరం రోకలి కర్రతో పలు మార్లు దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఘటనను ప్రమాదంలా మలచేందుకు ప్రయత్నిస్తూ, అర్ధరాత్రి సమయంలో తల్లి శవంపై దీపనూనె పోసి నిప్పంటించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో మెడ భాగం వద్ద, కాళ్ల మోకాళ్ల వరకు కాలిన గాయాలు కనిపించినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదు అందుకున్న కోటగిరి పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. కుటుంబ బంధాలను డబ్బు కోసం తాకట్టు పెట్టిన ఈ ఘటనపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ 257వ జయంతి ముగింపు వేడుకలు

- ఇల్లెందులో ఘనంగా నిర్వహణ

భద్రాద్రి కొత్తగూడెం ఇల్లెందు ప్రతినిధి. (జన సంఘర్షణ)




సంత్ సేవాలాల్ మహారాజ్ 257వ జయంతి ముగింపు వేడుకల సందర్భంగా ఇల్లెందు పట్టణంలో ఘనంగా సద్భావన యాత్ర నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భక్తులు, బంజారా సమాజ నాయకులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సేవాలాల్ మహారాజ్ జయజయధ్వానాలతో యాత్రను ఉత్సాహభరితంగా కొనసాగించారు. సంప్రదాయ దుస్తులు, డోలు వాయిద్యాలు, భజనలు, కీర్తనలతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. అనంతరం ఇల్లెందు సింగరేణి గ్రౌండ్ నందు నిర్వహించిన ప్రధాన సభలో రాహుల్, ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ గార్లతో కలిసి ఇల్లెందు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీకరం కనకయ్య పాల్గొన్నారు. సభలో మాట్లాడిన నాయకులు సేవాలాల్ మహారాజ్ సేవలను స్మరించుకుని, ఆయన బోధించిన సోదరభావం, సామాజిక సమానత్వం, ధర్మనిష్ఠ వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పుష్పాంజలి ఘటించి మహారాజ్‌కి నివాళులు అర్పించారు. సమాజ ఐక్యత, అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు. జయంతి ముగింపు వేడుకలు భక్తిశ్రద్ధలతో, సామరస్య వాతావరణంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక

ఆదివారం
01 మార్చి 2026

# రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

- జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి.
- పింఛన్ల పంపిణీ లో పాల్గొన్న టిడిపి జిల్లా అధ్యక్షులు, స్థానిక నాయకులు.

**కుప్పం,ఫిబ్రవరి 28 (జన సంఘర్షణ):**

ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం కుప్పం నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గుడిపల్లి మండలం చీకటి పల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వృద్ధులు, వితంతువులకు ప్రతి నెల రూ. 4,000, దివ్యాంగులకు రూ. 6,000 నుండి రూ. 10,000 వరకు, మంచానికి పరిమితమైన వారికి రూ. 15,000 చొప్పున పింఛన్‌లు అందజేస్తూ ప్రభుత్వం వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నదన్నారు.

ప్రతి నెల 1వ తేదీన పింఛన్‌ల పంపిణీ జరుగుతుందని, ఒకవేళ 1వ తేదీ ఆదివారం వస్తే ముందురోజే పంపిణీ చేసి అవ్వ, తాతల ముఖాల్లో ఆనందం నింపుతున్నామని పేర్కొన్నారు. లబ్ధిదారుల గృహాల వద్దకే పింఛన్‌లు అందజేయడం ద్వారా ప్రభుత్వం పారదర్శకతతో పాటు సౌకర్యాన్ని కల్పిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మునిరత్నం, సుబ్రమణి, బెటప్పనాయుడు, హేమాంబర గౌడు, బాబు నాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



**ప్రతినెలా ఒకటిననే పింఛన్ల పంపిణీ:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల 1వ తేదీన నే పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నామని కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ సలహా మండలి సభ్యులు ఎస్. రాజ్ కుమార్ అన్నారు. మున్సిపల్ పరిధిలో పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఒకవేళ ఒకటవ తేది ఆదివారం రోజు అయితే ముందు రోజే పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతున్నది అన్నారు..కుప్పం మున్సిపల్ వార్డుల్లో పింఛన్ల పంపిణీ: కుప్పం మున్సిపల్ పరిధిలోని వార్డులలో శనివారం ఆయా వార్డు కౌన్సిలర్ ల ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ నిర్వహించారు. 19వ వార్డులో కౌన్సిలర్ దామోదరం నాయుడు ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేశారు. 18 వ వార్డులో కుప్పం నియోజకవర్గ మైనార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు జాకీర్ ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ నిర్వహించారు. 16వ వార్డులో టిడిపి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. క్లస్టర్ ఇంచార్జ్ సోమశేఖర్, కో క్లస్టర్ శ్యాంసుందర్,యూనిట్ ఇంచార్జ్ ఆర్ ఆర్ రవి, గొపినథ్, మున్సిపల్ టిడిపి ఉపాధ్యక్షులు ఆర్. శ్రీనివాసులు, వార్డ్ అధ్యక్షుడు మంజు, వార్డ్ సెక్రటరీ అమర్నాథ్, ప్రకాష్, బూత్ఇంచార్జ్ విష్ణు, కో బూత్ ఇంచార్జ్ సాగర్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. డీకే పల్లి పరిధిలో: డీకేపల్లి పరిధిలో పింఛన్ల పంపిణీ చేపట్టారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యంద్ర శేఖర్ 11 క్లస్టర్ ఇంచార్జ్ కె.కన్నన్, మాజీ సర్పంచ్ మణి, ప్రధాన కార్యదర్శి నబీ, క్లస్టర్ పరిధిలో పంపిణీలో పప్పు,జయమ్మ, తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డులో మున్సిపల్ చైర్మన్ సెల్వరాజు పింఛన్లు పంపిణీ లో పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని వార్డులో డాక్టర్ వి. వెంకటేష్ పింఛన్లు పంపిణీ నిర్వహించారు.

# అర్హులందరికీ పింఛన్ల పంపిణీకి చర్యలు

**కుప్పం, ఫిబ్రవరి 28 (జన సంఘర్షణ):**



మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన అందరికీ పింఛన్ల పంపిణీకి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కుప్పం మున్సిపల్ కమిషనర్ వి. శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఐదు గంటలకే మున్సిపల్ పరిధిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో జరుగుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మున్సిపల్ పరిధిలోని అనిమిగాని పల్లి వార్డులో మున్సిపల్ కమిషనర్ పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో పింఛన్ల పంపిణీలో అగ్రభాగాన కుప్పం మున్సిపాలిటీ: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కుప్పం మున్సిపాలిటీ చిత్తూరు జిల్లాలోని అగ్రస్థానంలో నిలిచింది. శనివారం ఉదయానికే 52.51 శాతం పింఛన్లను పంపిణీ చేసేశారు. మున్సిపల్ పరిధిలో మొత్తం 5468 మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా 2871 మందికి ఉదయం 8 గంటలకే పంపిణీ పూర్తి చేశారు.

# మండలంలో 100% ఇంటి పన్నులు వసూలు చేయాలి

**కార్వేటినగరం ఫిబ్రవరి 28 (జన సంఘర్షణ):**



కార్వేటినగరం మండల ఎంపీడీవో కార్యాలయాన్ని శనివారం జడ్పీ సీఈవో రవికుమార్ నాయుడు సందర్శించారు. మండలంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్, సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. కార్వేటినగరం మండలంలో యునైటెడ్ సర్వే, అక్షర ఆంధ్ర, బంగారు కుటుంబాల పి4 గుర్తింపు, ఇంటి పన్నులపై సిబ్బంది వద్ద ఆరా తీశారు. మండలంలో యునైటెడ్ సర్వే, ఇంటి పన్నుల వసూళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సీఈవో సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మధుసూదన్, సచివాలయ ఇంచార్జ్ ,ఎంపీటీవో సౌజన్య, పంచాయతీ కార్యదర్శులు ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధికి అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ వినియోగించుకోవాలి

**- ఎంపీ మద్దిల గురుమూర్తి.**

**తిరుపతి/ ఫిబ్రవరి 28 (జన సంఘర్షణ):**

రైతుల ఆదాయాన్ని పెంచేందుకు పంట కోత అనంతరం అవసరమైన నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ మౌలిక వసతులు అత్యంత కీలకమని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఏఐఎఫ్) పథకం ద్వారా రైతులకు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు, స్వయం సహాయక సంఘాలకు, వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న సంస్థలకు దీర్ఘకాలిక రుణ సౌకర్యాన్ని అందిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా గోదాములు, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు, ఫుడ్ ప్రాసెసింగ్ కేంద్రాలు, గ్రేడింగ్, ప్యాకింగ్ యూనిట్లు వంటి మౌలిక వసతుల నిర్మాణానికి బ్యాంకుల ద్వారా రుణాలు లభిస్తాయని, వాటిపై 4 శాతం వరకు వడ్డీ రాయితీ, క్రెడిట్ గ్యారంటీ సదుపాయం కూడా ఉంటుందని వివరించారు. భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం. ఆహార భద్రత, గ్రామీణ ఉపాధి,



పరిశ్రమలకు ముడి పదార్థాలు ఇవన్నీ రైతుపైనే ఆధారపడి ఉంటాయి. రైతు ఆదాయం పెరిగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. రైతులు తాము పండించిన పంటలను తక్షణం విక్రయించాల్సిన పరిస్థితి లేకుండా నిల్వ చేసుకునే అవకాశం కలిగితే మంచి ధర వచ్చినప్పుడు విక్రయించి అధిక ఆదాయం పొందగలరని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఈ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా యువతకు ఉపాధి అవకాశాలను కూడా సృష్టిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. రైతులు, ఎఫ్.పి.ఓ లు, సహకార సంఘాలు, అగ్రి స్టార్టప్‌లు, వ్యవసాయ మౌలిక వసతుల అభివృద్ధిలో పాల్గొనే అన్ని అర్హులైన సంస్థలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అవసరమైన వివరాల కోసం అధికారిక పోర్టల్‌లో నమోదు చేసుకుని ప్రాజెక్ట్ ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎంపీ గురుమూర్తి ఆకాంక్షించారు.

# సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో...తలపా దామోదరం రెడ్డి

**శ్రీకాళహస్తి ఫిబ్రవరి 28 (జన సంఘర్షణ):**



పట్టణం లోని పానగల్ నందు గల శ్రీ చైతన్య పాఠశాల ప్రాంగణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపా దేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమమునకు పాల్గొని విద్యార్థులు చేసినటువంటి సైన్స్ ప్రయోగాలను తిలకించి, విద్యార్థులతో శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ముచ్చటించారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ సైన్స్ అనేది మానవుల అభివృద్ధికి మూలం అని విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని, భవిష్యత్ అవసరాలు దృష్ట్యా ప్రతి ఒక్క విద్యార్థి ప్రయోగాలు చేపట్టి భవిష్యత్తుకు అందజేయాలని, అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపా దేవి ,విద్యార్థులు కేవలం విద్య లోనే కాక మానవతా విలువల పట్ల, వారి ఆరోగ్యం పట్ల చైతన్య పరుస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బీజాలు వేస్తూ కృషి చేస్తున్నారనివారుకొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, ముని కృష్ణయ్య, నాగరాజు, మహేష్, చరణ్, జోసెఫ్, అల్లావుద్దీన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మార్కులకే కాకుండా అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలి

- తెలుగు చలనచిత్ర హీరోయిన్ మీనాక్షి చౌదరి.
- అంగరంగ వైభవంగా కుప్పం ఇంజినీరింగ్ కళాశాల 25 వసంతాల సిల్వర్ జూబ్లీ సంబరాలు .
- నాగాస్త్రా 2026 సంబరాలు.

**కుప్పం, ఫిబ్రవరి 28 (జన సంఘర్షణ):**

బీసీఎన్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో కుప్పం ఇంజినీరింగ్ కళాశాల నాగాస్త్రా 2026 వార్షికోత్సవ, 25వ వసంతాల సిల్వర్ జూబ్లీ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. కళాశాల ప్రాంగణం ఉత్సవ శోభతో కళకళలాడింది. సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డా. బి.సి. నాగరాజ్ , వైస్ చైర్మన్ డా. ఎన్. సునీల్ రాజ్, సెక్రటరీ ఎన్. సాగర రాజ్, ప్రిన్సిపాల్ డా. ఎస్. సుధాకర్ బాబు, బీసీఎన్ విద్యా సంస్థల కుటుంబ సభ్యులు సమిష్టిగా వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

ఈ మహోత్సవానికి ప్రత్యేక అతిథిగా ప్రముఖ తెలుగు హీరోయిన్ మీనాక్షి చౌదరి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఆమె సంక్రాంతికి వస్తున్నాం, లక్కీ భాస్కర్, గుంటూరు కారం, అనగనగా ఒక రాజు తదితర చిత్రాల్లో తన నటనతో విశేష గుర్తింపు పొందారు. కార్యక్రమంలో మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా తమ ప్రతిభను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. చేసే పనిని ప్రేమతో చేస్తే ఏ పనిలోనైన విజయం సాధించడం చాలా సులభవంతం అవుతుందని చెప్పారు.వేడుకల సందర్భంగా అకాడమిక్ రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. గత 25 సంవత్సరాలుగా కళాశాలకు అంకితభావంతో సేవలందిస్తున్న 11 మంది సిబ్బంది సభ్యులను సత్కరించి వారి సేవలను స్మరించుకున్నారు.టెక్నికల్ మరియు నాన్-టెక్నికల్ ఈవెంట్లలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు వేదికపై నృత్య ప్రదర్శనలు, సంగీత కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.2001 సంవత్సరంలో స్వల్ప సంఖ్యలో విద్యార్థులతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ, నేడు వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తూ విశిష్ట స్థానం సంపాదించింది. 25 ఏళ్ల విజయ ప్రయాణాన్ని స్మరించుకుంటూ మరియు ఈ విజయానికి మూల కారణం విద్యార్థులు, తల్లితండ్రులు, సిబ్బంది సహకారమేనని డా. బి .సి. నాగరాజ్ తెలియజేశారు. ఈ సిల్వర్ జూబ్లీ మహోత్సవం కళాశాల చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచింది అని, అలాగే భవిష్యత్తులో కూడా ఇలాగే తమ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తామని డా. సునీల్ రాజ్ తెలిపారు.




# పండుగల పెన్షన్ పంపిణీ కార్యక్రమం

**రేణిగుంట ఫిబ్రవరి 28 (జన సంఘర్షణ):**




మార్చ్ ఒకటో తేదీ ఆదివారం కావడంతో పెన్షన్ పంపిణీ పండుగ ఒకరోజు ముందే వచ్చింది. అదే విధంగా రేణిగుంటలో బజార్ వీధిలో ఇంటి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ అందజే యడం జరిగింది. అవ్వ తాతల ముఖంలో కనిపిస్తున్న సంతో షమే మాప్రభు త్వానికి అసలైన విజయం. అడుగు అడుగున ఆత్మీయంగా పలకరిస్తూ ప్రజలు కూటమి ప్రభుత్వానికి అందించిన ఆశీస్సులు మరువలేనివి ఈ కార్యక్రమంలో రేణిగుంట తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ పుష్ప నాదన్, డిపి మైనార్టీ నాయకులు నవాబ్, యువ నాయకులు విద్యాసాగర్, శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు షేక్ అఫ్రోజ్ ఏలుమలై రెడ్డి, అంబికా పతి తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డల ఆరోగ్యానికి హెచ్‌పీవీ టీకా రక్షా కవచం


**పలమనేరు, ఫిబ్రవరి 28 (జన సంఘర్షణ):**

భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా ప్రారంభించిన హెచ్‌పీవీ టీకా పంపిణీ కార్యక్రమంలో భాగంగా, శనివారం యూపీహెచ్సి కాకాతోపు పరిధిలో వ్యాక్సినేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.గర్భాశయ క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు. 14 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపిల్లకి తప్పనిసరిగా ఈ హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇప్పించాలని కోరారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు లేకుండా తమ పిల్లల ఆరోగ్య భద్రత కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలమనేర్ సబ్ యూనిట్ అధికారి జయశంకర్, హెల్త్ సూపర్వైజర్ ఉషాకుమారి ఆరోగ్య సిబ్బంది ధరణి, ప్రియా, ప్రభాకర్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మేధావులూ మీరెటువైపు ..?

## సంపాదకీయం




దేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారాలయిన వ్యవసాయ, పారిశ్రామికరంగాలలో కీలకమైన పరిణామాలు చోటు చేసుకుంబున్నాయి. పెట్టుబడి సేవలో మునిగిన కేంద్ర పాలకులు కరోనా కాలాన్ని ఒక అవకాశంగా తీసుకుని తమ నయా ఉదారవాద విధానాలను వేగిరం చేస్తున్నారు. ఇటీవల పార్లమెంటు సమావేశాల్లో తెచ్చిన వ్యవసాయ, కార్మిక చట్టాలు దీనిని మరింతగా రుజువు చేస్తున్నాయి. సంస్కరణల పేరుతో కార్పొరేట్ల లాభార్జనకు అవరోధంగా, శ్రామికవర్గాలకు రక్షణగా ఉన్న అనేక చట్టాలను సవరిస్తూ కార్మికులనూ – రైతాంగాన్నీ పెట్టుబడికి బానిసలుగా మార్చే కుతంత్రాలు యదేచ్ఛగా సాగిపోతున్నాయి. మరోవైపు రాజకీయ రంగంలోనూ లౌకిక, ప్రజాస్వామ్య విలువలకు, చట్టబద్ధమైన పాలనకు వరుసగా ఎదురదెబ్బలు తగులుతున్నాయి. సమాజంలో ఆరాచకం పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వాలు ధితులన్ని దోషులను చేసి నేరస్థులను రక్షించే చర్యలకు పాల్పడుతున్నాయి. హత్రాస్' ఘటన ఇందుకు ఓ ఉదాహరణ మాత్రమే వెలుగులోకి రాని సంఘటనలు దేశం నలుమూలలా కోకొల్లలు, ఈ అమానవీయ ఘటనల పట్ల, ప్రజా వ్యతిరేక విధానాల పట్ల, ప్రజాస్వామ్య వ్యతిరేక పోకడల పట్ల పౌరసమాజం నుంచి రావాల్సినంత నిరసన రాకపోవడం ఆందోళన కలిగించే అంశం కాగా, స్పందన

### కనిపించకపోవడం మరింత ఆందోళన కలిగిస్తున్నది.

మేధావుల మౌనం ఏ సమాజానికి మంచిది కాదు. అందుకే వారి మౌనాన్ని చరిత్ర క్షమించదు. ఎందుకంటే వీరి మేథో చలనమే సమాజగతికి దిక్సూచి మేథావులంటే సమాజానికి వెలుపల నుంచి, ఎక్కడో ఆకాశం నుంచి ఊడిపడినవారు కాదు. ఈ సమాజంలో భాగస్వాములు కేవలం డిగ్రీలు చదివినవారు. పట్టాలు పొందినవారు మాత్రమే కాదు. సరిగ్గా ఆలోచించగలిగినవారు, సత్యాన్ని గ్రహించగలిగినవారు, కంటితోనే కాకుండా తమ బుద్ధితో కూడా కండ్లముందటి పరిస్థితులను విశ్లేషించగలిగినవారు. ఏ సమాజానికైనా సైద్ధాంతిక భూమిక మేధావులే. చుట్టూ నెలకొన్న పరిస్థితుల పట్ల, జరుగుతున్న సాంఘిక, రాజకీయ పరిణామాల పట్ల వీరి నిరంతర స్పృహ, స్పందన సమాజంలో చైతన్యానికి పాదులు వేస్తుంది. ప్రగతికి దారులు వేస్తుంది అదే స్పందన కొరవడితే, స్తబ్దత ఆవరిస్తే అది సమాజ భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముతుంది.

స్వాతంత్రోద్యమంలో పోరాడింది. ప్రజలే అయినా, వారికి ఆ ఉద్యమ స్ఫూర్తిని కలిగించింది. మేధావులే ఇందుకు ప్రపంచవ్యాపితంగా చరిత్ర అనేక ఉదాహరణలను మనముందుంచుతుంది.. రష్యన్ విప్లవంలో కదం తొక్కిందీ, రక్తం చిందించిందీ కార్మిక, కర్షక జన సందోహమే.. కానీ ఆ మహత్తర విప్లవోద్యమాన్ని రచించింది మేధావులు ఏ దేశంలోనైనా ఏ సమాజంలోనైనా సామాన్యుడిలో సామాజిక, రాజకీయ స్పృహను రగిలించింది మేదావులే. ప్రపంచ చరిత్రలో ప్రతి మలుపులో వారు తమదైన పాత్రను నిర్వహించారు. అందుకు భారతదేశమూ మినహాయింపు కాదు. కాబట్టి ప్రపంచంతో పాటే భారతీయ సమాజమూ నేటి ఈ స్థితికి చేరుకోగలిగింది. మరి ఇప్పుడు ? ఈ బాధ్యత మరింత పెరిగింది. నేటి ప్రపంచీకరణ సృష్టించిన సంక్లిష్టతలోని అనేక చిక్కుముడులను విప్పాల్సిందీ, వాస్తవాలను ప్రజలకు చెప్పాల్సింది. మేధావులే. దేశభక్తి, జాతీయవాదం ముసుగులో జరుగుతున్న విధ్వంసాన్ని ప్రజలకు

### ఎరుకపరచాల్సింది మేధావులే. ఒక వ్యక్తి స్వభావం, స్వేచ్ఛ, వికాసాలు

సమాజంతో పెనవేసుకుని ఉంటాయని అంటాడు మార్క్స్ అదే సందర్భంలో "ఒక వ్యక్తి మానసిక ఔన్నత్యం అతని వాస్తవ సంబంధాలపై ఆధారపడి ఉంటుంది" అని కూడా చెపుతాడు. నేడు వందలు. వేలు కాదు లక్షల కోట్ల సంపదలున్న కొద్ది మంది కార్పొరేట్లు ఒకపక్క లక్షలాది రూపాయల అప్పుల్లో మునిగిన కోట్లాది మంది కార్మికులు, కర్షకులు మరో పక్క వున్న సమాజాన్ని మనం చూస్తున్నాం. ఈ అమానవీయమైన అసమానతల్ని తొలగించడానికి బదులు అపారమైన మానవ వనరులను, అసంఖ్యాకులైన ప్రజల శ్రమను మరింతగా దోచుకోవడానికి "స్వేచ్ఛ" అనే ముసుగులో ప్రజలను దేశంలోనైనా స్వేచ్ఛ మాయచేస్తున్నారు. పాలకులు నిజానికి "స్వేచ్ఛ అంటే.... దోపిడీ నుంచి, అణచివేత నుంచి, వర్గ వైరుధ్యాల నుంచి విముక్తి" అంటారు మార్క్స్ ఎంగెల్సు. కానీ ఇలాంటి స్వేచ్ఛ ఏ పెట్టుబడిదారుడికి నచ్చదు. కాబట్టే పెట్టుబడిదారీ అర్థం మారిపోతోంది. స్వేచ్ఛ అనే ముసుగులో పాలకవర్గాలు సమస్త ఉత్పత్తి రంగాలనూ, దేశీయ మార్కెటూ కార్పొరేట్ల కబంధహస్తాల్లోకి నెమ్మది నెమ్మదిగా నెట్టేస్తారు ఇప్పుడు స్వేచ్ఛా మార్కెట్ పేరుతో దేశంలో జరుగుతున్నది, పార్లమెంటులో అప్రజాస్వామికంగా ఆమోదించిన వ్యవసాయ, లేబర్ కోడ్ చట్టాల సారాంశమూ లేదే!

### ఆ స్వేచ్ఛ ఎలాంటిదంటే! చుట్టూ సంపదే. కానీ కడుపులో ఆకలి.. ఎందుకు? ఇప్పటికే

ప్రపంచంలో ఉత్పత్తి అయి చలామణిలో ఉన్న సంపద కొన్ని వేల ట్రిలియన్ డాలర్లు ఉంటుంది. అందులోని సున్నాలను లెక్కించటమే కష్టం. సులువుగా అందరికీ అర్థమయ్యేలా చెప్పుకోవాలంటే

ప్రపంచ జనాభా అంతా కాలుమీద కాలువేసుకుని కూర్చుని తిన్నా తరగని సంపద ఉత్పత్తి అయివున్నది. రోజు రోజుకూ ఈ సంపద పెరిగినంత వేగంగా జనాభా పెరగడం కూడా ఆసాధ్యం ఇంకా చెప్పాలంటే ఈ ఉన్న సంపదను వాడుకోకుండానే,

అది ఏటా ఉత్పత్తి చేసే సంపదే ప్రపంచ జనాభాకు కడుపునిండా అన్నం పెడుతుంది. అయినా ఆకలి...! ఎందుకు..? ఈ ప్రశ్నకు సమాధానం తెలియక సగానికి పైగా ప్రపంచం ఆర్థాకలితో అలమటిస్తోంది. కొంతమందికి ఇది తలరాతలా కనిపిస్తోంది..! మరికొంతమందికి దేవుడు తమపై చూపిన చిన్న చూపులా అనిపిస్తోంది..!! కానీ "సత్యం" ఏమిటి?. ప్రజలకు ఆ సత్యం ఎవరు చెప్పాలి?

అంతులేని దోపిడీ, అడుగడుగునా అవినీతి, ఆశ్రిత పక్షపాతం, మానవ విలువల పతనం జనజీవితాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. రాజులు మారినా, రాజ్యాలు మారినా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభువులు మారినా, ప్రభుత్వాలు మారినా సత్యాన్ని సమాధి చేస్తూ ఈ దోపిడీని, అవినీతినీ, అణచివేతనీ అంతకంతకూ వ్యవస్థీకృతం చేసారే తప్ప సామాన్యుడికి చేసిందేమీలేదు. మరి రెక్కల కష్టం ఎక్కడికి పోతుందో తెలియని ఈ కష్టజీవుల కండ్లు తెరిపించవలసింది ఎవరు?

సుమారు వెయ్యికోట్ల సంవత్సరాల క్రితం ఈ అనంత విశ్వానికి పురిటినొప్పులు ప్రారంభమై అంతరిక్షంలో సంభవించిన ఖగోళవిప్లవ ఫలితమే ఈ అద్భుత సృష్టి కాలగతిలో ఈ సృష్టిపై అసంఖ్యాకమైన నక్షత్రాలు, గెలాక్సీలు, సూర్యుడు, అతని గ్రహ కుటుంబంలో భూమి ఏర్పడ్డాయి. ఈ భూమిపై అనేకనేక అనుకూల పరిస్థితుల్లో జీవపదార్థం ఏర్పడింది. ఈ జీవపదార్థం నుంచే మానవుడు ఆవిర్భవించాడు అంటే భూమి ఏర్పడినకొన్ని కోట్ల సంవత్సరాల తరువాత ఈ భూమిపై మనిషి అవతరించాడు. ఇది సైన్సు

రుజువు చేసిన 'సత్యం' కాబట్టి మనిషి భూమిని సృష్టించలేదు. భూమే మనిషి పుట్టుకకు కారణమైంది. కాబట్టే ఆదిలో మానవుడు భూమిని స్వంత ఆస్థిగా భావించలేదు. భూమి, భూమిమీద సంపద అందరిదీ అనుకున్నంత కాలం మనిషికీ ఈ ఇబ్బందులు లేవు. కానీ ఇది నాది, నా ఆస్తి అనే ఆలోచన రావడమే దోపిడీకి మూలమైంది. ఆది ఇప్పటి ఈ సమాజ స్థితికి దారితీసింది. నేటి నయా ఉదారవాద విధానాలు ఈ స్థితిని మరింత విస్తృతం చేస్తున్నాయి. స్వేచ్ఛా మార్కెట్ పేర నేడు. జరుగుతున్నదంతా ఇదే. ఫలితంగా స్వేచ్ఛలో పుట్టిన మనిషి సంకెళ్లలో జీవిస్తున్నాడు..

ఈ సత్యాన్ని చాటాల్సిన బాధ్యత మేధావులది. ఈ సంకెళ్లు తెంచుకునే చైతన్యాన్ని ప్రజలకు అందించాల్సిన బాధ్యత మేధావులది. అనాదిగా చరిత్రగతిని మార్చేందుకు తోడ్పడిన మేధావుల వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రజల తరుపున పోరాడవలసిన కర్తవ్యం మేధావులది పోరాటమంటే ఆయుధాలు చేపట్టడమే కాదు, ఒక చిన్న నిరసన కూడా పోరాటమే. చింతన కూడా పోరాటమే. అభిప్రాయాలను అందరితో పంచుకోవడమూ పోరాటమే తమపై జరుగుతున్న దోపిడీ ఎందుకో, ఎవరి నుంచో, ఎక్కడి నుంచో తెలియని ప్రజలకు అండగా నిలబడటమూ పోరాటమే అంటే ప్రజలకు తమపై అనాదిగా జరుగుతున్న దోపిడీని అర్థంగానించడంతో పాటు దోపిడీని ప్రశ్నించడమూ నేరన్పించాలి. వారి పోరాటాలలో భాగస్వాములు కావాలి. కోట్లాది మంది కష్టజీవులు పొలాల్లో, ఫ్యాక్టరీలలో ఉత్పత్తికి చెమటను ధారపోస్తున్న ఫలితమే ఈ అనంతమైన సంపద అని చెప్పాలి. అపారమైన ఈ సంపదంతా అన్యాక్రాంతం కావడమే ఈ ఆకలికి మూలమని చెప్పాలి. శ్రమజీవే జగతికి మూలం – శ్రమశక్తే విశ్వసమస్తం" అన్న చారిత్రక సత్యాన్ని ఎలుగెత్తి చాటాలి. మేధ అంటే కేవలం సాంకేతికతను సాధించడమే కాదు. సమతను స్థాపించడం కూడా!

# విశాఖ శారదాపీఠం ఆలయం కూల్చివేస్తే అడ్డుకుంటాం

- చట్టబద్ధంగా కేటాయించిన రెండెకరాలు లాగేసుకుంటారా
- దేవాలయాలు, మఠాలను మింగాలన్న ఆలోచన ఎందుకు
- కోకాపేట శారదాపీఠం భూముల స్వాధీనంపై హరీష్ ఆగ్రహం

**హైదరాబాద్, ఫిబ్రవరి28 :**
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్లతో పాటు ఇప్పుడు దేవాలయాలు, మఠాలను సైతం కూల్చేందుకు కుట్రలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ల హరీశ్ రావు మండిపడ్డారు. కోకాపేట్ నియోపోలిస్‌లోని విశాఖ శారద పీఠం, రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు అకస్మాత్తుగా చుట్టుముట్టి ఖాళీ చేయాలంటూ భయాందోళనలకు గురిచేస్తున్న నేపథ్యంలో హరీశ్‌రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్లు రేవంత్ రెడ్డి పాలన తయారైందని హరీశ్‌రావు అన్నారు. అడ్డగోలు వ్యవహారాలకు, అక్రమాలకు పాల్పడుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా దేవాలయాలు, మఠాలను కూడా కూల్చే స్థాయికి దిగజారిందని విమర్శించారు. 2019లో కేసీఆర్ ప్రభుత్వంలో కోకాపేట సర్వే నెంబర్ 240లో విశాఖ శారద పీఠానికి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదంతో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించామని తెలిపారు. పీఠం నిర్వాహకులు ప్రభుత్వానికి 1.05 కోట్లు చెల్లించి రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారని పేర్కొన్నారు. అలాగే హెచ్ఎండీఏ కు రూ. 23 లక్షలు చెల్లించి అనుమతులు, విద్యుత్ కనెక్షన్ అన్నీ తీసుకున్నారని చెప్పారు. ఇక్కడ అద్భుతమైన శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి దేవాలయం, గోశాల, నిత్య అన్నదాన సత్రం, వేద పాఠశాల నిర్మించారని అన్నారు. హైకోర్టు న్యాయమూర్తులు, అధికారుల సమక్షంలో పెద్ద స్వామీజీ చేతుల మీదుగా ప్రతిష్టా కార్యక్రమం జరిగిందని గుర్తుచేశారు. అప్పటి నుంచి ఇక్కడ నిత్య పూజలు జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్‌లో శారద పీఠం కింద 16 దేవాలయాలు, లక్షలాది మంది భక్తులు ఉన్నారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేస్తా అంటూ.. కేసీఆర్ కట్టిన గుళ్లు, గోపురాలు, మఠాలను కూల్చడమేనా రేవంత్ రెడ్డి ఉద్దేశమని హరీష్ రావు మండిపడ్డారు. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చావు, ఖమ్మంలో ఇళ్లు కూల్చి 800 మందిని రోడ్డున పడేశావు. నీ పాలనలో అంతా కూల్చడమే తప్ప, నిర్మాణం లేదా అని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ వర్క్స్ ఊఓచాః కోసం ఈ స్థలం తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోందని తెలిపారు. వాటర్ వర్క్స్ కట్టాలంటే ఈ దేవాలయం స్థలమే దొరికిందా.. సరిగ్గా ఈ ఆలయానికి రోడ్డు అవతలే సర్వే నెంబర్ 239, 240 లలో 17 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది కదా, వాటర్ వర్క్స్ అక్కడ కట్టుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఆ 17 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి తన అల్లుడికి, మేనల్లుళ్లకు, వాళ్ల అనుచరులకు భాగ్యలక్ష్మి మైన్స్ అండ్ మినరల్స్ అక్రమంగా కట్టబెట్టారని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద నేనే స్వయంగా అడిగితే ప్రభుత్వం ఇచ్చిన జవాబు ఇది అని తెలిపారు.. 10 ఎకరాలు ఇస్తే వాళ్లు 17 ఎకరాలు కబ్జా పెట్టారని పేర్కొన్నారు. ఓపెన్ ఆక్షన్ వేస్తే ప్రభుత్వానికి వందల కోట్లు వచ్చేవి. కానీ లోపల లోపల నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టి ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారని మండిపడ్డారు. హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం ఓఆర్ఆర్‌కు కిలోమీటర్ లోపల ఎలాంటి క్రషర్లు ఉండకూడదు.. కానీ రేవంత్ రెడ్డి తన అల్లుడి కోసం ఇక్కడ ఏకంగా 5 రెడీమిక్స్ ప్లాంట్లు, క్రషర్లు పెట్టించారని హరీశ్‌రావు తెలిపారు. పక్కన ఉన్న బిల్డర్లంతా తన అల్లుడి దగ్గరే కంకర కొనాలని, లేకపోతే అనుమతులు ఇవ్వమని బెదిరిస్తూ దందా చేస్తున్నారని పేర్కొన్నారు. అల్లుడికి వ్యాపారం చేసుకోవడానికి 17 ఎకరాలు ఇస్తావు కానీ.. హిందూ ధర్మాన్ని ప్రచారం చేసే శారద పీఠానికి ఉన్న రెండు ఎకరాలను మాత్రం లాక్కుని కూలుస్తావా అని మండిపడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే నీ ధర్మమా.. తక్షణమే ఆ అక్రమ క్రషర్లను క్యాన్సిల్ చేయాలని డిమాండ్ చేశారు. కనీసం నోటీసులు ఇవ్వకుండా నిన్న రాత్రి 11:30 గంటలకు వందలాది మంది పోలీసులు, ఎంఆర్వోలు వచ్చి ఆలయం వద్ద పీఠాధిపతిని, నిర్వాహకులను భయభ్రాంతులకు గురిచేస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాబినెట్ లో నిర్ణయం తీసుకునే ముందు పీఠాధిపతులతో మాట్లాడే కనీస సంస్కారం ఈ ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ఉదయం నేను ఇక్కడికి వస్తున్నానని తెలియగానే పోలీసులు, ఆర్ఐ, తహసీల్దార్ అందరూ పారిపోయారని హరీశ్‌రావు తెలిపారు. దొంగల్లా దాక్కోవాల్సిన అవసరం పోలీసులకు ఏమొచ్చిందని ప్రశ్నించారు. ఉదయం స్వాములు పూజలు చేస్తుంటే పోలీసులు అడ్డుకున్నారని.. దేవాలయంలో ఏళ్ల తరబడి జరుగుతున్న పూజలను ఆపే హక్కు, ధైర్యం రేవంత్ రెడ్డికి ఎవరిచ్చారని నిలదీశారు. స్వామీజీ గారు వాగ్వాదానికి దిగాక అరగంట తర్వాత పూజకు అనుమతించారని తెలిపారు. కేసీఆర్ ఆనవాళ్లని చెప్పి రైతుబంధు, కేసీఆర్ కిట్, ఫీజు రీయింబర్స్మెంట్ బంద్ చేసినావు.. ఇప్పుడు గుళ్లను కూడా వదులుతలేవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. దేవుని మీద పడ్డవాడు ఎవడూ బాగుపడలేదు.. నీకేదో పోయేగాలం దాపురించింది, ఆ దేవుడి శాపం నీకు తప్పక తగులుతుందని అన్నారు. క్యాబినెట్‌లో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు దయచేసి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి ఈ దేవాలయాన్ని, మఠాన్ని కూల్చకుండా కాపాడాలని కోరారు. లేనిపక్షంలో ఈ దేవాలయ పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ భక్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన భూమిని కాపాడుకునే బాధ్యత మాదే అని.. ఎంత దూరమైనా పోరాడుతాం తప్ప రాజశ్యామల ఆలయాన్ని కూల్చనివ్వమని స్పష్టం చేశారు.

# మెరిసిన చపాట మిర్చి

- నాలుగు సంవత్సరాల తరువాత దేశీ మిర్చి ధరలు పుంజుకుంటున్నాయి
- వరంగల్ మార్కెట్‌లో క్వింటాకు రూ.50 వేలు
- కేసముద్రంలో రూ.18,789 పలికిన తేజ రకం
- నాలుగేళ్ల తర్వాత పుంజుకుంటున్న ధరలు




**వరంగల్: ఫిబ్రవరి 28 జన సంఘర్షణ**
వరంగల్ (ఏనుమాముల) వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం చపాట(దేశీ) మిర్చి ధరలు మెరిశాయి. నాలుగు సంవత్సరాల తరువాత దేశీ మిర్చి ధరలు పుంజుకుంటున్నాయి. మెరిసిన చపాట మిర్చి కేసముద్రంలో రూ.18,789 పలికిన తేజ రకం

### నాలుగేళ్ల తర్వాత పుంజుకుంటున్న ధరలు

వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం చపాట(దేశీ) మిర్చి ధరలు మెరిశాయి. నాలుగు సంవత్సరాల తరువాత దేశీ మిర్చి ధరలు పుంజుకుంటున్నాయి. 2021-22లో మిర్చి ధరలు, ముఖ్యంగా దేశీ మిర్చి ధర క్వింటాకు లక్ష రూపాయల వరకు పలికింది. ఆ తరువాత గడిచిన నాలుగేళ్లుగా రూ.30వేల నుంచి రూ.40వేలు.. తేజ, వండర్‌హాట్, యూఎస్ 341 లాంటి రకాలకు రూ.12వేల నుంచి రూ.16వేలు పలికాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అనేక మంది రైతులు మిర్చి బస్తాలను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు.

ప్రస్తుత సీజన్‌లో కొంత కాలంగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. శుక్రవారం వరంగల్ వ్యవసాయ మార్కెట్లో దేశీ మిర్చి క్వింటాకు రూ.50 వేలు పలికింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పుల్లూరుపల్లి గ్రామానికి చెందిన ఎ.రవీందర్‌రావు అనే రైతు 9 బస్తాల దేశీమిర్చిని అంబికా అండ్ కంపెనీ అడ్తికి తీసుకురాగా శాంతి ఇండస్ట్రీస్ నిర్వాహకులు క్వింటాకు రూ.50 వేల చొప్పున కొనుగోలు చేశారు. జియోట్యాగింగ్ కలిగిన దేశీ మిర్చికి విదేశాలలో మంచి డిమాండ్ ఉండడంతో ఎగుమతులు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. కాగా, వరంగల్ వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం మిర్చి ధరలు గరిష్టంగా క్వింటాకు ఈ విధంగా ఉన్నాయి. తేజ - రూ.18,700, వండర్‌హాట్ - రూ.36వేలు, దీపిక రూ.30 వేలు, యూఎస్ 341 - రూ.22.100, ఎల్లో మిర్చి (తేజ) రూ.23 వేలు, తాలు మిర్చి రూ.12వేలు ధర పలికాయి.

### కేసముద్రంలో గరిష్ఠంగా రూ.18,789

కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం 45 మంది రైతులు 495 బస్తాల్లో తేజరకం మిర్చి విక్రయానికి తీసుకువచ్చారు. ఎలక్ష?ట్రనిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్(ఈ-నామ్) విధానంలోని ఈ-వేలంలో వ్యాపారులు క్వింటాకు గరిష్టంగా రూ.18,789, కనిష్టంగా రూ.17,521, సగటున రూ.18,489 ధరల చొప్పున ఖరీదులు చేశారు. మార్కెట్‌లో ఈ నెల మొదటివారంలో మిర్చి సీజన్ ప్రారంభం కాగా, తొలుత క్వింటాకు రూ.16,300 నుంచి రూ.16,800 వరకే సగటు ధరలు ఉన్నాయి. మార్కెట్‌కు వరుస సెలవుల అనంతరం ఈనెల 18న సగటు ధర రూ.17,011ఉండగా క్రమంగా పెరుగుతూ తాజాగా రూ.18,489కి చేరింది. ఖమ్మం, వరంగల్ మార్కెట్ల రాబడులు, కోల్డ్ స్టోరేజీల్లో ఉన్న నిల్వలు, ఇతర దేశాల ఎగుమతుల అంశాలన్నీ ఇక్కడి మిర్చి ధరలను ప్రభావితం చేస్తున్నట్లు వ్యాపారులు విశ్లేషిస్తున్నారు.

# తలుపులు లేకపోయినా భయం...

**జన సంఘర్షణ డెస్క్: ఫిబ్రవరి 28**
తలుపులు లేకపోయినా భయం లేదు... మహారాష్ట్రలోని ఈ వింత గ్రామం కథ ఈ కాలంలో ఇంటికి రెండు తాళాలు వేసినా దొంగతనం జరుగుతుందేమో అన్న భయం ఉంటుంది. కానీ మన దేశంలోనే ఒక గ్రామం ఉంది, అక్కడ ఇళ్లకు తలుపులే ఉండవు. తలుపులు లేకపోయినా భయం లేదు... మహారాష్ట్రలోని ఈ వింత గ్రామం కథ ఈ కాలంలో ఇంటికి రెండు తాళాలు వేసినా దొంగతనం జరుగుతుందేమో అన్న భయం ఉంటుంది. కానీ మన దేశంలోనే ఒక గ్రామం ఉంది, అక్కడ ఇళ్లకు తలుపులే ఉండవు. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది అక్షరాలా నిజం. మహారాష్ట్రలోని 'శని శింగణాపూర్' గ్రామంలో ప్రజలు వందల ఏళ్లుగా తలుపులు లేని ఇళ్లలోనే నివసిస్తున్నారు. దొంగల భయం అస్సలు లేని ఈ వింత గ్రామం వెనుక ఉన్న ఆధ్యాత్మిక రహస్యమేంటో ఇప్పుడు చూద్దాం.



### శని దేవుడే రక్షకుడు.. తలుపుల అవసరం లేదక్కడ:

శని శింగణాపూర్ గ్రామంలో ప్రజలకు శని దేవుడిపై అచంచలమైన విశ్వాసం ఉంది. తమను, తమ ఆస్తులను ఆ దేవుడే కాపాడతాడని వారు బలంగా నమ్ముతారు. అందుకే ఇళ్లకు, దుకాణాలకు, చివరకు బ్యాంకులకు కూడా తలుపులు అమర్చరు. ఏదైనా చిన్న అడ్డు కావాలనుకుంటే కేవలం ఒక తెర లేదా చెక్క పలకను వాడుతారు తప్ప, తాళం వేయడం అన్న మాటే అక్కడ వినిపించదు. ఎవరైనా పొరపాటున దొంగతనానికి ప్రయత్నిస్తే, ఆ శని దేవుడి ఆగ్రహానికి గురై గుడ్డివారవుతారని లేదా దురదృష్టవంతులు అవుతారని స్థానికుల నమ్మకం.

### బ్యాంకులకు కూడా తలుపులుండవు...

### ఇదో ప్రపంచ వింత:

సాధారణంగా బ్యాంకులు అంటే భారీ ఐరన్ సేఫ్‌లు, పటిష్టమైన సెక్యూరిటీ ఉంటాయి. కానీ శని శింగణాపూర్‌లోని యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ శాఖకు కూడా తలుపులు ఉండవు. ఈ బ్యాంక్ లోపలి వైపు గ్రిల్స్ ఉన్నా, ప్రధాన ద్వారానికి మాత్రం తాళం వేయరు. ప్రపంచంలోనే ఇలాంటి బ్యాంక్ బహుశా ఇక్కడ మాత్రమే ఉంటుంది. ఈ గ్రామంలో ఇప్పటివరకు దొంగతనం జరిగిన దాఖలాలు లేవని, ప్రజలు తమ నగదు మరియు నగలను భయం లేకుండా ఇళ్లలోనే ఓపెన్‌గా వదిలేస్తారని వింటే ఎవరికైనా ఆశ్చర్యం కలగక



మానదు.

### వంద వింతల్లో ఒకటి.. మీకూ తెలుసా ఇలాంటివి:

వందల ఏళ్లుగా ఈ ఆచారాన్ని ఇక్కడి ప్రజలు పాటిస్తున్నారు. ఈరోజులలో కూడా తమ మూలాలను, నమ్మకాన్ని వీడకుండా జీవించడం నిజంగా గొప్ప విషయం. ఈరోజుల్లో ఈ గ్రామం ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. శాంతియుతమైన వాతావరణం, భక్తి భావం నిండిన ఈ గ్రామాన్ని చూడటానికి ఏటా లక్షలాది మంది పర్యాటకులు వస్తుంటారు.


# చంద్రగిరి వద్ద రోడ్డు ప్రమాదం

### ముందు వెళుతున్న కారును వేగంగా ఢీకొన్న మరో కారు

### ప్రమాదంలో భార్యాభర్తలు మృతి

**తిరుపతి,ఫిబ్రవరి28** : చంద్రగిరి మండలం మామండూరు దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదం కన్నీళ్లు తెప్పింది. రెండు కార్లు ఢీకొన్న యాక్సిడెంట్.. అత్యంత ఘోరంగా ఉంది. హైదరాబాద్ నుంచి అరుణాచలం వెళ్లి.. శివయ్య దర్శనం చేసుకుని తిరిగి మళ్లీ హైదరాబాద్ వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. మామండూరు జాతీయ రహదారిపై.. వేగంగా వెళుతున్న ఓ కారు.. ముందు వెళ్తున్న కారును ఢీకొట్టింది. ఆ సమయంలో హైదరాబాద్ కు చెందిన కారు పల్టీలు కొడుతూ.. రోడ్డుకు అవతలి వైపున పడింది. కారు పల్టీలు కొడుతూ వెళ్లటంతో.. కారులోని ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరు చనిపోయారు. వీళ్లిద్దరూ భార్యభర్తలు. వీరిని అశోక్, చంద్రకళగా గుర్తించారు పోలీసులు. మిగతా నలుగురిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. వాళ్లకు గాయాలు తీవ్రంగా ఉన్నాయని డాక్టర్లు స్పష్టం చేశారు. అరుణాచలం నుంచి తిరిగి హైదరాబాద్ వెళుతున్న సమయంలో ఈ యాక్సిడెంట్ అయినట్లు చెబుతున్నారు గాయపడిన బాధితులు. యాక్సిడెంట్ స్పాట్ భయానకంగా ఉంది. పెద్ద కారు పల్టీలు కొడుతూ రోడ్డుకు అవతలివైపు పడటం అంటే.. కార్లు ఏ స్పీడ్ లో ఉన్నాయని తెలుస్తుందన్నారు పోలీసులు. మరో కారు ఢీకొనటం వల్ల ఈ యాక్సిడెంట్ అయ్యింది అంటున్నారు పోలీసులు. కేసు నమోదు చేసి.. తప్పు ఎవరిది అనేది తేలుస్తామని ప్రకటించారు పోలీసులు.

విలేకరులు కావలెను



తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
జన సంఘర్షణ దిన పత్రికలో పనిచేయుటకు
జిల్లాల వ్యాప్తంగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గల
వారికి ఆర్.సి. ఇంచార్జీలు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు అసాక్తి, ఉత్సహం కలిగిన యువతి,
యువకులు కావలేను. సీనియర్‌లకు ప్రధాన్యత ఇవ్వబడును

వివరాలకు సంప్రదించండి 63050 26524

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co